ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, జనవరి 24, 2026 | సంపుటి - 22 | సంచిక 122 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam




## డబ్ల్యూహెచ్‌వో నుంచి వైదొలిగిన అమెరికా

### మరో తలతిక్క నిర్ణయం తీసుకున్న ట్రంప్

- అమెరికా ఇమ్మిగ్రేషన్ అధికారుల అతి
- ఐదేళ్ల చిన్నారిని అదుపులోకి తీసుకుని తరలింపు



వాషింగ్టన్, నినాదం:

అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. అనేక విషయాల్లో దూకుడుగా వ్యవహరిస్తున్న ట్రంప్ సర్కార్ ఇప్పుడు ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యూహెచ్‌వోనుంచి అధికారికంగా వైదొలిగింది.రెండోసారి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పలు సందర్భాల్లో ఆ సంస్థ నుంచి వైదొలుగుతామని హెచ్చరించిన విషయం తెలిసిందే.

2 విదేశాలు

## పెంపు వేలల్లో.. తగ్గింపు వందల్లో..

### మళ్లీ భగ్గుమన్న బంగారం ధరలు

### ఒక్కరోజులోనే రూ.5 వేలు పెంపు



న్యూఢిల్లీ, నినాదం:

తగ్గినట్లే తగ్గిన బంగారం ధర మళ్లీ పెరిగింది. రోజురోజుకూ కొత్త గరిష్ఠాలకు ధరలు ఎగబాకుతున్నాయి. గ్రీన్‌లాండ్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వరం మారిన వేళ తగ్గుముఖం పట్టిన పసిడి ధర మళ్లీ పైకెగిసింది. బంగారానికి పెరిగిన డిమాండ్ కారణంగా మళ్లీ దీని ధర పెరిగింది. అంతర్జాతీయ విపణిలో బంగారం ధర ఔన్సు 5 వేల డాలర్లకు చేరువైంది.

2




## జనగణనకు కేంద్రం రంగం సిద్ధం

### 33 ప్రశ్నలతో వివరాల సేకరణ

### గెజిట్ విడుదల చేసిన సర్కార్

న్యూఢిల్లీ, నినాదం:

దేశ వ్యాప్తంగా జనగణనకు రంగం సిద్ధమైంది. రెండు దశల్లో జనగణన చేపట్టాలని ఇప్పటికే కేంద్రం ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. జనగణనలోనే కులగణన కూడా కేంద్రం చేపట్టనుంది. 2026 ఏప్రిల్ 1 నుంచి తొలిదశ జనగణన ప్రారంభం కానుంది. తొలిదశలో గణన కోసం కేంద్ర హోం శాఖ ప్రశ్నావళిని రూపొందించింది. 33 ప్రశ్నలతో మోదీ సర్కార్ గెజిట్ విడుదల చేసింది.

2



## ధైర్యసాహసాలకు నేతాజీ నిదర్శనం

### నేతాజీకి ప్రధాని మోడీ ఘన నివాళి

న్యూఢిల్లీ, నినాదం:

స్వాతంత్ర్య సమర యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతిని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం నివాళులు అర్పించారు. భయమెరుగని నాయకత్వానికి, అచంచల దేశ భక్తికి నేతాజీ ప్రతీక అని కొనియాడారు. ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.




2

## జర్నలిస్టులు సాంకేతికతను అంది పుచ్చుకోవాలి

### సాంస్కృతిక శాఖ సంచాలకులు ఏ. నర్సింహారెడ్డి

హైదరాబాద్,జనవరి23(నినాదం):

ప్రతి నిత్యం జర్నలిస్టులు సాంకేతికతను అంది పుచ్చుకోవాలని సాంస్కృతిక శాఖ సంచాలకులు ఏ. నర్సింహారెడ్డి అన్నారు. శుక్రవారం నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ ఆడిటోరియంలో నల్లగొండ జల్లా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు రెండు రోజుల శిక్షణా తరగతులు ఏర్పాటు చేశారు.

# తెలంగాణతనాన్ని కాపాడుకుందాం

## టియుడబ్లుజె అధ్యక్షుడు అల్లం నారాయణ

- TJF స్ఫూర్తితో నాటి ఉద్యమ పోరాటానికి సిద్ధపడుదాం
- తెలంగాణ మనది.... హైదరాబాద్ మనది... చైతన్యంతో ఉందాం
- నాటి Tjf ఉద్యమ స్ఫూర్తినీ ప్రదర్శిద్ధాం
- తెలంగాణ అస్థిత్వాన్ని కాపాడుకుందాం
- తెలంగాణ గడ్డమీద ఆంధ్రా పార్టీల పెత్తనం సాగనివ్వం
- చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లకు ఇక్కడ ఏం పని?
- ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్, అల్లం నారాయణ



2

హైదరాబాద్, జనవరి 23(నినాదం):

తెలంగాణ తనాన్ని కాపాడుకుంటామని, పదేళ్ల కిందట పోరాడి సాధించుకున్న తెలంగాణను మళ్లీ వెనక్కి పోనివ్వబోమని, మన అస్థిత్వాన్ని, సంస్కృతిని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని తెలంగాణ జర్నలిస్టుల యూనియన్ (TUWJ) అధ్యక్షుడు, ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్, అల్లం నారాయణ పిలుపునిచ్చారు. సంఘం నియోజకవర్గ నూతన కమిటీ ఆవిర్భావ సందర్భంగా..శుక్రవారం కుత్బుల్లాపూర్ లో నిర్వహించిన సభలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా.. హైదరాబాద్ మనదని, తెలంగాణ మనదని స్పష్టం చేస్తూ.. ఇక్కడ మళ్లీ ఆంధ్రా నాయకుల చక్రాలు తిప్పడం సాగదని యన హెచ్చరించారు. హైదరాబాద్ ను యూ టీ చేసే కుట్రలను తిప్పికొడదాం..అన్నారు. నాటి తెలంగాణ జర్నలిస్టుల ఫోరం (TJF) ఉద్యమ స్ఫూర్తిని మరోసారి ప్రదర్శించాల్సిన సమయం వచ్చిందని అల్లం నారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు..వారిమాటల్లోనే..

" ఆంధ్రా పార్టీలకు తెలంగాణలో యేం పని? చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ వంటి నాయకులకు తెలంగాణలో ఏం పని ? తెలంగాణ కు తనదైన సినీ ప్రపంచం, సంస్కృతి ఉన్నాయి, మాపై మీ ఆధిపత్యాన్ని రుద్దడమేమిటి? మేమేమైనా లేనోళ్లమా? లేకి దోళ్ళమా ?"అని మండి పడ్డారు.

# వ్యవసాయం ఓ విజ్ఞానం



- జై కిసాన్‌కు తోడు..జై విజ్ఞాన్..జై అనుసంధాన్
- గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పిలుపు
- సూర్యాపేటలో పలు కర్యాక్రమాలకు హాజరు

సూర్యాపేట,జనవరి23(నినాదం):

వ్యవసాయం ఒక విజ్ఞానమని' ఇప్పటివరకు ఉన్న జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదం ప్రస్తుతం జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ ,జై అనుసంధాన్ గా మారిందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. శుక్రవారం ఆయన సూర్యాపేట జిల్లా, మఠంపల్లి మండలం, మట్టపల్లి లోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని సతీ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు, వేద పండితులు,అధికారులు గవర్నర్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేదాశీర్వచనం ఇచ్చి ప్రసాదం అందజేశారు.దేవాలయ ఆవరణలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ని సందర్శించి లబ్దిదారులు, విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. ఆ తర్వాత వేదిక వద్ద హుజూర్‌నగర్ సమీపంలోని ముగ్దుమ్ నగర్ వద్ద 100 ఎకరాలలో 150 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న వ్యవసాయ కళాశాలకు శంకుస్థాపన చేశారు .అంతేగాక కోదాడ సమీపంలో 50 కోట్ల రూపాయల వ్యయంతో

2

'వ్యవసాయం ఒక విజ్ఞానమని', ఇంతకు పూర్వం దేశంలో జై జవాన్, జై కిసాన్, నినాదం ఉండేదని, ఆ తర్వాత జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదం వచ్చిందని,ప్రస్తుతం ఇది జై జవాన్ ,జై కిసాన్, జై విజ్ఞాన్, జై అనుసంధాన్ గా మారిందని గవర్నర్ తెలిపారు. పెద్ద ఎత్తున వ్యవసాయం సాగు చేయడం, ప్రత్యేకించి పామాయిల్ పెంపకం చేపట్టడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ రైతులకు రెండు కోట్ల 47 లక్షల రూపాయల విలువ చేసే వ్యవసాయ యంత్ర పరికరాల ప్రోసీడింగ్స్ ను అందజేశారు.

## తెలుగు మాట్లాడితేనే ఉద్యోగం నిబంధన రావాలి

### మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు



2

గుంటూరు,జనవరి23(నినాదం):

తెలుగులో మాట్లాడితేనే ప్రభుత్వ ఉద్యోగం అనే ఉత్తర్వులు తీసుకురావాలని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. అప్పుడే అందరూ మాతభాషను గౌరవిస్తారని చెప్పారు. ప్రభుత్వం విద్య, వైద్యం ఉచితంగా అందించాలన్నారు. శుక్రవారం మంగళగిరిలో పర్యటించిన ఆయన.. మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్‌తో కలిసి ఎన్నారై ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన ల్యాబ్‌ను ప్రారంభించారు. అనంతరం నూతన భవన నిర్మాణాలకు భూమి పూజ చేశారు.



## 7గంటలపైగా ప్రశ్నల వర్షం

### ఫోన్ ట్యాపింగ్‌లో ముగిసిన కెటిఆర్ విచారణ

### సిట్ అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చా

లీకులతో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు

లీకులను ఎవ్వరూ నమ్మకండన్న కెటిఆర్

## చట్టప్రకారమే ట్యాపింగ్ విచారణ

### ఆధారాలు, రికార్డుల ఆధారంగా కెటిఆర్ విచారణ సిట్ చీఫ్ సజ్జనార్ వెల్లడి

హైదరాబాద్, నినాదం:

మాజీ మంత్రి కేటీఆర్ ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు శుక్రవారం హాజరైన అనంతరం సిట్ చీఫ్ సజ్జనార్ స్పందించారు. ఆధారాలు, రికార్డులు ముందుంచి కేటీఆర్ ను విచారణ జరిపామని స్పష్టం చేశారు. సాక్ష్యులను ప్రభావితం చేయొద్దని చెప్పామని తెలిపారు. అవసరమైతే మళ్లీ విచారణకు పిలుస్తామని చెప్పామని ప్రస్తావించారు. కేటీఆర్‌ను ఒంటరిగానే విచారించామని సజ్జనార్ పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేవలం భద్రతా కారణాల దష్ట్యా మాత్రమే జరిగిందని వివరించారు.

## టీవీ సీరియల్‌లా సాగుతున్న సిట్ విచారణ

2 రాష్ట్రం

### ఫోన్ ట్యాపింగ్ దొంగలను పట్టుకోని ప్రభుత్వం

### కెసిఆర్ కుటుంబం ఎందరి జీవితాలనో నాశనం చేసింది

### కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపణలు



## చిన్నతరహా పరిశ్రమలు, డ్వాక్రాలకు రుణాలు అందాలి

- రుణాల రీ షెడ్యూల్ అవకాశాన్ని వినియోగించుకోవాలి
- ప్రకృతి సేద్యం చేసే వారికి విరివిగా రుణాలు ఇవ్వండి
- బ్యాంకర్ల స్థాయి మీటింగ్‌లో కలెక్టర్లను కూడా ఆహ్వానించాలి
- రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు



5 విజయవాడ

అమరావతి, నినాదం:

రుణాల రీషెడ్యూల్‌తో రూ.1,108 కోట్ల మేర ఆదా చేయగలిగామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. ఎంఎస్ఎంఈలు, వివిధ కీలక రంగాలు అభివృద్ధి జరిగేలా బ్యాంకర్ల సహకారం అందించాలని కోరారు. వ్యాపారాల్లో బలహీనవర్గాలకు చేయూతనిచ్చే ఎంఎస్ఎంఈలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అమరావతిలో బ్యాంకర్లతో నిర్వహించిన సమావేశంలో సీఎం మాట్లాడారు. ఎంఎస్ఎంఈలకు ప్రభుత్వం, బ్యాంకర్లే వెన్నుదన్నుగా నిలవాల్సిన అవసరముంది. వాటి పోత్సాహంతో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమవుతుంది. వైకాపా పాలనలో వ్యవస్థలు గాడి తప్పి ప్రభుత్వానికి క్రెడిబులిటీ పోయింది. పెద్ద ఎత్తున వడ్డీలకు అప్పులు తెచ్చారు. క్రెడిబులిటీ ఉంటే తక్కువ వడ్డీలకు రుణాల తీసుకురావొచ్చు.

## నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లిస్తాం



- ఆ తరవాతే ప్రాజెక్ట్ పూర్తి చేసి ప్రారంభిస్తాం
- వెలిగొండ ప్రాజెక్టును పరిశీలించిన మంత్రి నిమ్మల

ఒంగోలు, నినాదం: నిర్వాసితులకు నష్టపరిహారం అందించిన తరువాతే, వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. శుక్రవారం వెలిగొండ ప్రాజెక్టు టన్నెల్, ఫీడర్ కెనాల్ పనులను మంత్రి నిమ్మల పరిశీలించారు.

## ఆర్థిక సమస్యలతో కుటుంబం ఆత్మహత్య

- నలుగురి మృతి
- ఏపీలోని వనజ గ్రామంలో విషాద ఘటన

6



మహిళా శక్తికి ఐద్వా

# చిరునామా కావాలి !

ఎడిటోరియల్

మహిళలు అన్ని రంగాల్లో విప్లవం, విజయాలు సాధిస్తున్నా ఇంకా ఎక్కడో లోటు కనిపిస్తూనే ఉంది. నేటికీ మహిళలు భారతదేశంలో స్వేచ్ఛగా తిరగలేని దుస్థితిలోనే ఉన్నారు. ధైర్యంగా ఒంటరిగా వెళ్లలేని పరిస్థితులు నేటికీ ఉన్నాయి. బట్టల విషయంలో ఇటీవల నటుడు శివాజీ చేసిన ఓ వ్యాఖ్యపై రచ్చ చేశారే తప్ప..అందులో నిజమెంత అన్నది మహిళలే ఆలోచించలేకపోయారు. అంగాంగ ప్రదర్శన, కురచ బట్టలు, అర్ధనగ్న ప్రదర్శన వంటివన్నీ ఏ స్వేచ్ఛ కిందకు వస్తాయో చెప్పాలి. యత్ర నార్యంతు పూజ్యతే.... అన్న నానుడిని తుంగలో తొక్కాం. ప్రధానంగా మృగసామ్రాజ్యం ఇంకా నడుస్తోంది. ఈ సమాజం మారాలంటే ఇంకొంత కాలం పడుతుంది. అందుకు మనమంతా పోరాడాలి. మహిళలను, చిన్నపిల్లలను గౌరవించే దాకా పోరాడాలి. వారికి రక్షణ కల్పించే వరకు పోరాడాలి. వారు స్వేచ్ఛగా తిరగగలిగే పరిస్థితులు వచ్చే వరకు పోరాడాలి. ఇవన్నీ కూడా సమిష్టి పోరాటాలతోనే సాధ్యం అవుతాయి. పనిప్రదేశాలు, ఉద్యోగాలు, బస్సులు, రైళ్లు, రాజకీయ పార్టీలు, సినిమాలు.. విద్యారంగం..ఇలా ఒక్కటేమిటి అన్ని చోట్లా మృగాళ్ల పెత్తనమే తప్ప ఆడ పెత్తనం కానరావడం లేదు. నేటి పాలనలో మహిళలు అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారు. పోరాడి సాధించుకున్న హక్కులన్నీ కాలరాయబడుతున్నాయి. పాలనారంగంలో మహిళలు అక్కడక్కడా ఉంటున్నా న్యాయం దక్కడం లేదు. మమతా బెనర్జీ లాంటి మహిళ పాలనలో ఉన్న బెంగాల్లో కూడా నిత్యం అత్యాచారాలు సాగుతున్నాయి. ఇలాంటి వాటిపై మమతా బెనర్జీ పోరాడడం లేదు. తన పాలనలో మహిళలను సురక్షితంగా ఉన్నారని ధైర్యంగా చెప్పలేక పోతున్నారు. అంటే మహిళలకు అధికారం అప్పగించినా దానిని సరిగా వినియోగించడం లేదని సగటు మహిళ అర్థం చేసుకోవాలి. ఎంత ఎదిగినా పురుషా ధిక్యం పోవడం లేదు. ఎందుకనే కారణాలను వెతకాలి. వాటిపై పోరాడాలి. స్త్రీలను మళ్లీ ఇంటికే, వంటింటికే పరిమితం చేసే ఆలోచన నుంచి బయటపడడం లేదు. లైంగిక దాడులకు గురిచేస్తున్నారు. రక్షణ కరువైన సమాజంలో బతుకుతున్నారు. ఇటువంటి నేపథ్యంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా అఖిల భారత మహాసభలు ఈ నెల 25 నుండి పోరాటాల గడ్డ తెలంగాణలో జరగబోతున్నాయి. తన భవిష్యత్ కర్తవ్యాలు రూపొందించుకోబోతున్న ఈ సభల సందర్భంగా ఐద్వా ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఎంతసేపు మనువాదం అంటూ తిట్టి పోసుకోవడం మానాలి. అసలు మనువాదం అంటే ఈ సమాజానికి తెలియదు. తెలిసిందల్లా ఆడవాళ్లను అణచివేయడం. దీనిపై ఐద్వా చర్చించాలి. అన్నింటికన్నా ముం దు.. మహిళలను ఐద్వా గొడుగు కిందకు తీసుకుని వచ్చి ఉద్యమించాలి. ఇదేదో లెఫ్ట్ పార్టీల మహిళా సంఘం అన్న భావన నుంచి బయటపడే యాలి. హైదరాబాద్ నగరంలో ఐద్వా ఆలిండియా మహాసభలు జరగబో తున్న వేళ...ప్రస్తుత సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించాలి. అంటే మహిళా సమాజం ఎదుర్కొంటున్న సమయలను చర్చించాలి. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ మహాసభలకు అత్యంత ప్రాధాన్యం వుంది. ఇప్పుడు మహిళా లోకానికి చాలా అవసరమైన సూచనలు, సలహాలు చేయాల్సిన అవసరం ఐద్వాపై ఎక్కువగా ఉంది. మహిళల్లోనూ కలువివక్ష ఉంది. వర్ణ వివక్ష ఉంది. మహిళలంతా ఒక్కటే అన్న భావన నేటికీ రాలేదు. అందుకే మహిళల గొంతు ఇంకా బలంగా వినిపించాల్సిన అవసరం ఎంతో ఉంది. ఇంట్లోనేకాదు సమాజంలో కూడా కలసికట్టుగా నినదించేస్థాయికి రావా లి. అసంఘటిత రంగంలో స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక పోరా టాలు చేశారు. అవన్నీ ప్రేరణగా ముందుకు సాగా ల్సిన గురుతర బాధ్యత ఐద్వా మీద ఉంది. ఎందుకంటే సోషల్ మీడియా పెరిగిన తర్వాత మహిళల హక్కులు దుర్వినియోగం అవుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో ఐద్వా బాధ్యత తీసుకోవాలి. మహిళలను అశ్లీలంగా చూపే సినిమా సన్నివేశాలపై పోరాడాలి. ఎంత పురోగతి సాధించినా మహిళలంటే సమాజంలో చిన్నచూపు ఉంది. ముఖ్యంగా కుటుంబ వ్యవస్థలో మార్పు రావాల్సిన అవ రసం ఉంది. అలాగే నేడు కులాలు, మతాల పేర మనుషులను చీల్చుతు న్నారు. అందులో మహిళలు ఎక్కువగా బలైపోతున్నారు. కనుక ప్రస్తుత పరిస్థితుల్లో ఐద్వా కృషి మరింత పెరగాల్సిన అవసరం ఉంది. తెలంగాణ సాయుధ పోరాటంలో ఎంతో మంది రైతు మహిళలు తుపాకీ చేతబట్టి పోరాడటమే గాకుండా, అలనాటి వర్గ పోరాటాల్లో ముందు నిలిచిన వీరనారి ఐలమ్మలను కన్న నేల ఇది. సమాజం విముక్తితోనే స్త్రీ విముక్తి ముడిబడి ఉందన్న లక్ష్యం రావాలి. మహిళను ఇంకా వంటిమనిషిగా, విలాసవస్తువుగా చూసే దౌర్భాగ్యం పోవాలంటే ఐద్వా పోరాటాలు మరింత పదునుదేలాలి. 33 శాతం మహిళ రాజకీయ రిజర్వేషన్లు హక్కుగా తక్షణం అమల్లోకి వచ్చేలా పోరాడాలి. పార్లమెంటులో మహిళల ప్రాతినిధ్యం, ప్రాధాన్యం పెరగాలి. అందుకోసం పోరాటం చేయాలి. కేవలం చదువు కున్న కార్పొరేట్ మహిళలకు అధికారం వస్తే సరికాదు...నిమ్న, బడుగు బలహీన వర్గాల మహిళల చేతికి అధికారం దక్కాలి. సామాజిక న్యాయ పోరాటాంలోనూ మహిళల ఐక్యతను బలంగా చాటాలి. స్త్రీని వంటగదికి, సంతాన ఉత్పత్తికి, పురుషునికి సేవ చేసే సేవకురాలిగా పరిమితం చేయాలని చూస్తున్న ఈ సమాజంపై తిరుగుబాటు రావాలి. అభ్యుదయ ఆలోచనలతో ప్రజా ఉద్యమాలు నిర్మించవలసిన అవసరం ఉన్నదని గుర్తించి ఐద్వా విస్తృతంగా తన పరిధిని పెంచుకుని ప్రతి మహిళకు గొడుగు కావాలని ఆశిద్దాం.

# నేతాజీకి ప్రధాని మోడీ ఘన నివాళి

## ధైర్యసాహసాలకు నేతాజీ నిదర్శనమని వ్యాఖ్య



**న్యూఢిల్లీ,జనవరి23(నినాదం):** స్వాతంత్య్ర సమర యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతిని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం నివాళులు అర్పించారు. భయమెరుగని నాయకత్వానికి, అచంచల దేశభక్తికి నేతాజీ ప్రతీక అని కొనియాడారు. ఆయన సేవలను గుర్తు చేసు కుంటూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ధైర్యసాహసాలు, పట్టుదలకు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రతీక అని, దేశానికి ఆయన సేవలు అనితరసాధ్యమని ప్రధాని మోదీ ప్రశంసించారు. ఆయన జయంతిని యావత్ దేశం పరాక్రమ్ దివస్‌గా జరుపుకుంటోందని అన్నారు. అచంచల దేశభక్తికి, భయమే తెలియని నాయకత్వ పటిమకు అసలైన ప్రతీకగా నిలిచే నేతాజీ రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలుస్తారని కొనియాడారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పరాక్రమ్ దివస్‌గా కేంద్ర ప్రభుత్వం 2021లో ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ మరుసటి ఏడాది కేంద్ర ప్రభుత్వం న్యూఢిల్లీలోని ఇండియా గేట్ వద్ద నేతాజీ విగ్రహాన్ని కూడా ఆవిష్కరించింది. ఇక 2023లో అండమాన్, నికోబార్ దీవ సముదాయంలోని 21 ద్వీపాలకు పరమ్ వీర్ చక్ర అవార్డు గ్రహీతల పేర్లను ఖరారు చేసింది. ఇదిలావుంటే దశవ్యాప్తంగా నేతాజీకి ప్రజలు నివాళి అర్పించారు.

ఆ మహానుభావుడి ధైర్యసాహసాలను గుర్తు చేసుకున్నారు. ఇకపోతే బ్రెజిల్ అధ్యక్షుడు లుల డ సిల్వాకు స్వాగతం పలకడానికి ఎదురు చూస్తున్నానని ప్రధాని మోదీ పేర్కొన్నారు. వచ్చే నెలలో లుల భారత్‌లో పర్యటించనున్న నేపథ్యంలో మోదీ ఆయనతో మాట్లాడారు. రెండు దేశాల మధ్య ఉన్న సంబంధాలపై ముచ్చటించారు. ఇరు దేశాల మధ్య ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యం సుదృఢంగా సాగుతోందని, వచ్చే ఏడాది నూతన శిఖరాలను అధిరోహిస్తుందంటూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. రెండు దేశాలూ ట్రంప్ టారిఫ్‌ల బారిన పడడంతో ఈ పర్యటనకు ప్రాధాన్యం ఏర్పడింది.

# విద్యార్థి కేంద్రిత నైపుణ్య విద్య ఇస్తున్నామా !

(నేడు "అంతర్జాతీయ విద్యా దినోత్సవం" సందర్భంగా)

ప్రపంచ మానవాళి చరిత్రను మార్చి సానుకూలంగా వ్రాయగలిగేది నేటి విద్యావేత్త తరం మాత్రమే. ప్రపంచ దశ దిశలకు మార్చ గలిగే సామర్థ్యం విద్యావంతులకు ఉంటుంది. రేపటి సమాజ స్థితిగతులను నిర్ణయించే శక్తియుక్తులు నేటి మేధావులు, శాస్త్రజ్ఞులకు మాత్రమే ఉంటుందని గత చరిత్ర ఏకరువు పెడుతున్నది. ప్రతి విద్యావంతుడు ఓ మహత్తర శక్తి అవుతాడు. మేధావి ఒక వ్యక్తి కాదు, ఆయన ఒక శక్తివంతమైన వ్యవస్థ. సమాజ గతిని తమకు అనుకూలంగా మార్చగలిగే ధీరుడు విద్యావేత్త. విద్య లేని వాడు వింత పశు వు అన్నారు. కత్తి కన్న కలం గొప్పది అని కూడా విన్నాం. దేశాభివృద్ధిని విద్యావంతుల సంఖ్యతో ప్రమాణీకరించడం పరిపాటి అయ్యింది. వ్యక్తి, కుటుంబ, దేశ, ప్రపంచ ప్రగతికి బాటలు వేయగలిగేది నాణ్యమైన విద్య మాత్రమే. విద్యతో వివేకం తోడైతే ప్రపంచం మనకు సలాం కొడుతుంది. బుద్ధిలేని నిరక్షరాస్యుడి కన్న అనైతిక విద్యావంతుడు అతి ప్రమాదకరం కాబట్టి విద్యతో పాటు మానవీయ విలువలు కూడా తోడు కావాలి. నేడు బాలురతో పాటు బాలికల విద్యకు సమాన ప్రాధాన్యం ఇవ్వబడు తున్నది. మహిళ/బాలికల నిర్బంధ ఉచిత విద్యకు పెద్ద పీట వేయాలి. చదువు, నైపుణ్యాల ద్వారానే మానవ సంస్కృతీ వారసత్వాలు వెలుగొందుతాయి నమ్మాలి.



**విద్య ప్రయోజనాలు అనేకం..**

విద్య ప్రయోజనాల జాబితాలో వ్యక్తిత్వం వికాసం, ఆకర్షణీయ వేతనంతో కూడిన ఉద్యోగం, సమాజాన్ని జాగృత పరచడం, పేదరికాన్ని తరిమేయడం, అసమానతలను తొలగించడం, నాణ్యమైన జీవితాన్ని గడపడం, మానవీయ విలువలను జీర్ణించుకోని ఆచరణలో పెట్టడం, సమాజంలో గౌరవాన్ని పొందడం, కుటుంబ అభివృద్ధికి దోహదపడడం, చక్కటి జీవనశైలిని పాటించడం, ఆలోచనల్లో విస్తృతి కలగడం, సంభాషనాచాతుర్యం పెరగడం, నాయకత్వ లక్షణాలు అలవడడం, శారీరక మానసిక సమతుల్యత సాధించడం, సన్మార్గంలో నడుస్తూ ప్రజలకు దిశ నిర్దేశనం చేయడం, సద్గుణాలను ఆకలింపు చేసుకోవడం, నైపుణ్యాలను వంట పట్టించుకోవడం, సరైన ప్రశ్నలకు ధీటైన సమాధానాలు ఇవ్వగలగడం, ఆత్మవిశ్వాసం పెరగడం, సమాజంలో గౌరవం లభించడం, తార్కిక విశ్లేషణలు చేయగలగడం, ఆర్థిక ప్రగతి నమోదు కావడం, సామాజిక చైతన్యం, సాంకేతిక విప్లవం, సృజనశీల ఆలోచనలు జనించడం, ఆవిష్కరణలకు ఊతం ఇవ్వడం, దేశాభివృద్ధిని కాంక్షించడం లాంటి అనేక ఉపయోగాలు ఉన్నాయి.

**అంతర్జాతీయ విద్యా దినోత్సవం-2026 ఇతివృత్తం:**

"విద్యార్థి కేంద్రిత విద్య" లేదా "స్టూడెంట్ సెంట్రిక్ ఎడ్యుకేషన్" ప్రాధాన్యతను ప్రచారం చేయడం, సృజనశీలతను ఆహ్వానించడం, విలక్షణ ఆలోచనలకు ఊతం ఇవ్వడం, సమ్మిళిత విద్యా విధానానికి పునాదులు వేయడం, నైపుణ్యాల పెంపుకు పట్టం కట్టడం, వ్యక్తిని మహత్తర శక్తిగా మార్చగలగడం నేటి విద్యా విధానానికి ఊపిరి కావాలి. విషయ పరిజ్ఞానానికి నైపుణ్యం తోడైతేనే వ్యక్తి సాంకేతిక ప్రతిభ మానవాళి శ్రేయస్సుకు దోహదపడుతుంది. నైపుణ్యం లేని విద్య సువాసన లేని పువ్వులాంటిదే అని గమనించి నేటి యువత విద్య, వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యాలను సమాంతరంగా ఒట్టపట్టించు కోవాలి. విద్య ప్రాధాన్యాన్ని ప్రచారం చేయడానికి ప్రతి ఏట 24 జనవరి రోజు "అంతర్జాతీయ విద్యా దినోత్సవం" పాటించడం 2018 నుంచి ఆనవాయితీగా మారింది. ఈ వేదికగా విద్య ప్రాధాన్యాన్ని వివరించే సదస్సు లు/కార్యశాలలు, కమ్యూనిటీ కార్యక్రమాలు, రీడించ్ హాబిట్ ను పెంచడం, విద్యావేత్తలను గుర్తించడం, విద్యలో రాణించిన యువతను సన్మానించడం, విద్యార్థులకు విద్య ప్రాధాన్య అంశాల్లో పోటీలు నిర్వహించడం లాంటి పలు కార్యక్రమాలు నిర్వహించవచ్చు. అంతర్జాతీయ విద్యా దినోత్సవం-2026 ఇతివృత్తంగా "విద్య సహ-సృష్టిలో యువశక్తి (ది పవర్ ఆఫ్ యూత్ ఇన్ కో-క్రియోటింగ్ ఎడ్యుకేషన్) " అనే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు.

**3వ అతి పెద్ద భారత విద్యా వ్యవస్థ:**

నేటి ఆధునిక డిజిటల్ ఏఐ యుగంలో భారత ప్రభుత్వం విద్యా ప్రాధాన్యాన్ని గుర్తించి సర్వశిక్షా అభియాన్ , డిజిటల్ ఇండియా ఇనిషియేటివ్ , నూతన విద్యా విధానం-2000 లాంటి పలు కార్యక్రమాలను రూపొందించి అమలు చేస్తున్నారు. నేడు భారత్ లో అక్షరాస్యత రేడు 77.7 శాతం మాత్రమే ఉన్నది. మన దేశంలో అక్షరాస్యత రేటు కేరళలో అత్యధికంగా 96.9 శాతం, అత్యల్పంగా బీహార్ లో 61.8 శాతం నమోదు అవుతున్నది. తెలంగాణలో 72.8 శాతం, ఆంధ్రప్రదేశ్ లో 66.8 శాతం అక్షరాస్యత రేటు నమోదైంది. గ్రామీణ భారతంలో 73.5 శాతం, పట్టణ ప్రాంతాల్లో 87.7 శాతం అక్షరాస్యత నమోదు అవుతుండగా, పురుషుల్లో 84.7 శాతం, మహిళల్లో 70.3 శాతం నమోదు అవుతున్నది. ప్రపంచంలో 3వ అతి పెద్ద విద్యా వ్యవస్థ కలిగిన భారతంలో మొత్తం 1,338 యూనివర్సిటీలు, 70,000లకు పైగా ఉన్నత విద్యా కళాశాలలు/సంస్థలు ఉన్నాయి. అందులో 56 కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, 483 రాష్ట్ర యూనివర్సిటీలు, 146 డీమ్డ్ యూనివర్సిటీలు, 529 ప్రైవేట్ యూనివర్సిటీలు, 1.5 మిలియన్ల పాఠశాలలు ఉన్నాయి. పాఠశాల విద్యను 260 మిలియన్లు అభ్యసిస్తున్నారు. భారత ఉన్నత విద్యలో స్థూల నమోదు నిష్పత్తి 28.4 శాతంగా నమోదు అవుతున్నది. ప్రతి లక్ష జనాభాకు బీహార్ లో 7 కళాశాలలు, తెలంగాణలో 59 కళాశాలలు ఉండగా దేశంలో సగటున 28 కళాశాలలు ఉన్నాయి. విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తి అమెరికాలో 13:1, చైనాలో 20:1 ఉండగా భారత్ లో మాత్రం 30:1గా ఉన్నది. దేశంలో 30 శాతం కళాశాలలు మాత్రమే గుర్తింపు పొందగా, 45 శాతం యూనివర్సిటీలు మాత్రమే గ్రేడ్స్ పొందాయి. ప్రపంచ అత్యుత్తమ 1000 యూనివర్సిటీల్లో భారత్ కు చెందిన 91 యూనివర్సిటీలు ఉన్నట్లు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.

భారత్‌లో విద్యా వ్యవస్థ కొంత వరకు గాడి తప్పినట్లు, నాణ్యతలకు తిలోదకాలిస్తూ, నైపుణ్య విద్యను గంగలో కలపడం వల్ల భారత యువత నిరుద్యోగ కోరల్లో చిక్కి అసహనాన్ని, ఆవేశాన్ని, అశాంతిని వ్యక్తం చేస్తున్నది. గుణాత్మక విద్యను త్యాగం చేస్తూ పరిమాణాత్మక మెరుపులకే మురిసి పోతున్న భారతీయ విద్యా వ్యవస్థను పట్టాలపైకి తీసుకురావలసిన సమయం ఆసన్నమైంది. యువ భారతానికి డిజిటల్ మెరుగులు దిద్ది, నైపుణ్య బుద్ధులు నేర్పి అంతర్జాతీయ స్థాయి టెక్నోక్రాట్స్ , సైంటిస్టులు, అధ్యాపకులు, పలు రంగాల్లో శాసించగల మేధావులను తయారు చేసే నూతన గుణాత్మక విద్య విధానం కావాలని, ప్రభుత్వాలు ఆ దిశలో పటిష్ట అడుగులు వేయాలని కోరుకుందాం. అందరికీ అంతర్జాతీయ విద్యా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

– డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

## వనజ గ్రామంలో విషాద ఘటన

### ఆర్థిక సమస్యలతో కుటుంబం ఆత్మహత్య

**పార్వతీపురం,జనవరి23(నినాదం):** జయ్యమ్మవలస మండలం వనజ గ్రామంలో ఘోర విషాదం చోటు చేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఆత్మహత్య చేసుకుని మృతి చెందడం కలకలం రేపింది. గ్రామస్తులు అందించిన సమాచారం ప్రకారం మీనక మధు (35), ఆయన భార్య సత్యవతి (30), వారి కుమార్తె ఆయోస (6), నాలుగు నెలల పసికందు మోష మృతి చెందారు. చిన్నారుల అమాయక ముఖాలు, తల్లిదండ్రుల నిర్జీవ దేహాలు ఒకే ఇంట్లో కనిపించడంతో అక్కడికి చేరుకున్నవారందరూ కన్నీటి పర్యంతమ య్యారు. ఈ ఘటనకు గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. అయితే కుటుంబం ఎదుర్కొన్న ఆర్థిక, వ్యక్తిగత ఒత్తిళ్లు కారణమై ఉండవచ్చని గ్రామస్తులు భావిస్తున్నారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో వనజ గ్రామం మొత్తం శోకసంద్రంలో మునిగిపోయింది. పసి పిల్లల భవిష్యత్తు ఇలా ముగిసిపోవడం తట్టుకోలేకపో తున్నాం అంటూ గ్రామస్తులు కన్నీటితో వాపోయారు. పరస్పర సహకారం, మానవీయ సంభాషణలు లేకపోతే ఒంటరితనం ఎంతటి ఘోరాలకు దారి తీస్తుందో ఈ ఘటన మరోసారి గుర్తు చేస్తుంది. ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ఈఘటనపై స్పందించి బాధిత కుటుంబానికి తగిన న్యాయం, సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సీమ ఎత్తిపోతలతోనే సమస్యకు పరిష్కారం

### శాశ్వత నీటి సౌకర్యం కల్పించాలన్న డిమాండ్

**తిరుపతి,జనవరి23(నినాదం):** రాయలసీమకు నీటి హక్కు కల్పించాలనే సంకల్పంతో సాగిన పోతిరెడ్డిపాడు పాదయాత్రకు 40 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా రాయలసీమకు శాశ్వత నీటి సౌకర్యం కల్పించాలని ఃరాయలసీమ ఎత్తిపోతల పథక సాధన సమితి డిమాండ్ చేసింది. ఇందుకోసం రాయలసీమ ఎత్తిపోతల సాధన సమితిని ఏర్పాటు చేసి, రాయలసీమ అవసరాల కోసం హక్కుగా అందాల్సిన నీటిని సాధించే దిశగా ఉద్యమించాలని నిర్ణయించింది. రాయలసీమ నీటి సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, భవిష్యత్తు విధానాలపై సార్థకమైన చర్చకు వేదిక కల్పించాలని తదితర అంశాలను ఇటీవలి సమావేశంలో ఆమోదించారు. 40 ఏళ్ల అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని ఇటీవల తిరుపతిలో చర్చాగోష్ఠి నిర్వహించారు. ఈ గోష్ఠిలో పలు రాజకీయపార్టీలకు చెందిన నాయకులు, సామాజిక మేధావులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలుపుదలపై కేంద్ర ప్రభుత్వం ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. రాయలసీమ డిక్లరేషన్‌పై బిజెపి మౌనం వహించడం వల్ల తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. 2023లో తాగునీటి అవసరాల కోసం జగన్ హయాంలో రూ.3285 కోట్లు అంచనా వ్యయంతో పనులు ప్రారంభిస్తే ఇందులో రూ.1000 కోట్లు ఖర్చు చేశారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిపివేసిందన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై సిఎం చంద్రబాబు నాయుడు ప్రజలకు సమాధానం చెప్పాలని, దీనిపై తెలంగాణ ప్రభుత్వంతో చర్చించి రాయలసీమకు మేలు జరిగే విధంగా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులు వారి రాజకీయ లబ్ధికోసం రాయలసీమ ప్రాంత ప్రజలకు తీరని ద్రోహం, అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ఈ క్రమంలోనే రాయలసీమ ఎత్తిపోతల సాధన సమితి ఏర్పాటుకు తీర్మానం చేశారు. ఇందులో వైకాపా, సిపిఎం తదితర పార్టీల నేతలు పాల్గొన్నారు.

# దావోస్ 'మాయా'లోకం..!



## మంచుకొండల్లో ఒప్పందాల జాతర.. సామాన్యుడి బతుకులో మారని చిత్రపటం!

ప్రతి ఏటా స్విట్జర్లాండ్‌లోని దావోస్ మంచుకొండలు ప్రపంచ కుబేరుల, రాజకీయ ఉద్దండుల అట్టహాసాలకు వేదికవుతుంటాయి. ఈ ఏడాది కూడా అదే ఆడంబరం, అదే ఆర్భాటం. కెనడా మాజీ ప్రధాని మార్క్ కార్నీ విశ్లేషించినట్లు ప్రపంచ రాజకీయ యవనికపై పాత క్రమం కుప్పకూలుతోంది. అమెరికా తన స్వార్థపూరిత ఆర్థిక విధానాలతో అంతర్జాతీయ నియమాలను తుంగలో తొక్కుతుంటే, మరోవైపు చైనా ఆ శూన్యాన్ని భర్తీ చేసేందుకు పావులు కదుపుతోంది. ఈ అంతర్జాతీయ గందరగోళం మధ్య, మన తెలుగు రాష్ట్రాల పాలకులు దావోస్ వెళ్ళి వేల కోట్ల రూపాయల ఒప్పందాల 'కాగితాలను' పట్టుకుని తిరిగి రావడం ఒక ఆనవాయితీగా మారింది. అయితే, ఈ అంకెలకు, ఆర్భాటాలకు వెనుక ఉన్న నిష్ఠుర సత్యాలను మనం విస్మరించలేం. ప్రపంచ ఆర్థిక వేదిక (ఔజుఖీ) వేదికగా జరిగే ఈ తతంగం అంతా ఒక మాయాజాలంలా కనిపిస్తోంది, అక్కడ కుదిరే ఒప్పందాలు భూమి మీదకు వచ్చేసరికి ఆవిరైపోవడం మనం దశాబ్దాలుగా చూస్తున్నాం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక వైపు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అంటూ లక్ష కోట్లకు పైగా పెట్టుబడులను ప్రకటించింది. విశాఖపట్నం వేదికగా డేటా సెంటర్లు, క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులు వస్తాయని ఊరిస్తోంది. మరోవైపు తెలంగాణ 'ఫ్యూచర్ సిటీ' మరియు ఏఐ హబ్ పేరుతో భారీ ప్రాజెక్టులను ముంగిటకు తెచ్చింది. వినడానికి ఇవి ఎంతో ఆశాజనకంగా ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఈ ఒప్పందాల పరిస్థితి ఏమిటన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. గడిచిన దశాబ్ద కాలంగా కుదిరిన ఎం.ఓ.యు (వీశీఖ)లలో ఎన్ని వాస్తవ రూపం దాల్చాయ్ ఎన్ని ఉద్యోగాలు స్థానిక యువతకు దక్కాయ్ అన్న లెక్కలు తీస్తే పాలకుల అసలు రంగు బయటపడుతుంది. చాలా సందర్భాల్లో ఈ ఒప్పందాలు కేవలం కంపెనీల మార్కెట్ విలువను పెంచుకోవడానికి, లేదా ప్రభుత్వాలు తమ గ్రాఫ్‌ను పెంచుకోవడానికి చేసే ప్రచార విన్యాసాలుగానే మిగిలిపోతున్నాయి. పారిశ్రామిక వేత్తలతో కలిసి దిగే ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతాయి తప్ప, నిరుద్యోగ యువత బతుకుల్లో వెలుగులు నింపడం లేదు.

మరింత లోతుగా పరిశీలిస్తే, ఈ కంపెనీలకు మనం చెల్లిస్తున్న మూల్యం సామాన్యుడికి వెన్నులో వణుకు పుట్టిస్తుంది. విదేశీ పెట్టుబడిదారులను ఆకర్షించే పేరుతో వేల ఎకరాల సారవంతమైన భూములను ఉచితంగానో, తక్కువ ధరకో ధారాదత్తం చేయడం, అపారమైన నీటి వనరులను, విద్యుత్తును వారికి కట్టబెట్టడం ఏ రకమైన అభివృద్ధి పర్యావరణ పరిరక్షణను గాలికి వదిలేసి, భారీ పరిశ్రమలకు అనుమతులివ్వడం వల్ల వచ్చే కాలుష్యం రేపు మన పిల్లల ఊపిరితిత్తులను ఛిద్రం చేయదా్ డేటా సెంటర్లు మరియు స్టీల్ ప్లాంట్లు వంటి భారీ వినియోగ ప్రాజెక్టుల వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోతే, సామాన్య రైతు పరిస్థితి ఏమిటి్ సంపద సృష్టి పేరిట సహజ వనరులను కార్పొరేట్ శక్తుల పాలు చేయడం అభివృద్ధి అనిపించుకోదు, అది వనరుల దోపిడీ మాత్రమే. పారిశ్రామికీకరణ ముసుగులో జరుగుతున్న ఈ విధ్వంసం భవిష్యత్తు తరాలకు మనం ఇచ్చే వారసత్వమా అని ఆలోచించాలి.

అంతేకాకుండా, మారుతున్న ప్రపంచ క్రమంలో అమెరికా తన సరిహద్దులను మూసివేస్తూ రక్షణవాద ధోరణిని అవలంబిస్తోంది. మార్క్ కార్నీ హెచ్చరించినట్లు "మనం చర్చల పట్టిక దగ్గర లేకపోతే, ఇతరులకు ఆహారంగా మారిపోతాం". కానీ మన రాష్ట్రాలు అంతర్జాతీయ స్థాయి చర్చల్లో పాల్గొనే స్థితిలో ఉన్నాయా్ కేవలం రాయితీలు ఇస్తామంటేనే కంపెనీలు వస్తాయి అనుకోవడం భ్రమ. మన విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు రాకుండా, యువతలో నైపుణ్యం పెంచకుండా ఏఐ (ూ×) హబ్‌లు ఏర్పాటు చేసినా, అందులో పని చేయడానికి పక్క రాష్ట్రాల నుంచో, ఇతర దేశాల నుంచో నిపుణులు రావాల్సిందే. అప్పుడు స్థానిక యువతకు మిగిలేది కేవలం సెక్యూరిటీ గార్డు ఉద్యోగాలో లేక డేటా ఎంట్రీ పనులో మాత్రమే. అత్యున్నత స్థాయి మేధో సంపత్తి అవసరమైన రంగాల్లో మన విద్యార్థులు వెనుకబడి ఉండగా, ఈ భారీ ప్రాజెక్టులు ఎవరి ప్రయోజనం కోసం అనేది పాలకులు సమాధానం చెప్పాలి. రాష్ట్రాల మధ్య నెలకొన్న అనారోగ్యకరమైన పోటీ కూడా ఆందోళన కలిగిస్తోంది. ఒక రాష్ట్రం ప్రకటించిన ప్రాజెక్టును తన్నుకుపోవడానికి మరొక రాష్ట్రం అంతకంటే ఎక్కువ రాయితీలు ప్రకటించడం వల్ల అల్టిమేట్ గా నష్టపోయేది పన్ను చెల్లింపుదారులే. కార్పొరేట్ సంస్థలు కేవలం లాభం ఉన్న చోటే ఉంటాయి. రేపు మరో ప్రాంతం ఇంకా ఎక్కువ సబ్సిడీలు ఇస్తే, ఈ కంపెనీలు ఇక్కడి నుంచి సర్దుకోవడానికి నిమిషం కూడా పట్టదు. కానీ అప్పటికే మనం కోల్పోయిన భూమి, కలుషితమైన గాలి, నీరు తిరిగి రావు. ఈ అస్థిరమైన పెట్టుబడి సంస్కృతి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కుదేలు చేసే ప్రమాదం ఉంది. ప్రజా ధనాన్ని వెచ్చించి చేసే ఈ విదేశీ పర్యటనలు, పబ్లిసిటీ స్టంట్లు ప్రజల కళ్లద్దాలను మార్చగలవు తప్ప, వాస్తవాలను మార్చలేవు.

చివరగా, తెలుగు రాష్ట్రాల పాలకులు దావోస్ వంటి వేదికలను కేవలం ఫోటో షూట్‌లకు, ఆడంబరాలకు పరిమితం చేయకుండా, పారదర్శకమైన పారిశ్రామిక విధానాన్ని అవలంబించాలి. ఎన్ని పెట్టుబడులు వచ్చాయి అనే అంకెల కంటే, ఎన్ని పరిశ్రమలు గ్రౌండ్ అయ్యాయి, ఎంతమందికి గౌరవప్రదమైన ఉపాధి దొరికింది అనే వాస్తవాలను ప్రజల ముందుంచాలి. అంతర్జాతీయ వ్యవస్థ కుప్పకూలుతున్న ఈ సంధి కాలంలో, కేవలం పరాయి దేశాల మీద, కార్పొరేట్ దిగ్గజాల మీద ఆధారపడటం ప్రమాదకరం. స్వయం సమృద్ధి, పర్యావరణ హితమైన అభివృద్ధి మరియు స్థానిక నైపుణ్యాల పెంపుదలపై దృష్టి పెట్టినప్పుడే ఈ మంచుకొండల ఒప్పందాలకు అసలైన విలువ లభిస్తుంది. లేదంటే, ఇవన్నీ నీటి మీద రాతలుగానే మిగిలిపోతాయి. సామాన్యుడి కన్నీళ్లు తుడువని ఏ ఒప్పందమైనా, ఏ అభివృద్ధి అయినా కేవలం ఒక భ్రమ మాత్రమే. ఆడంబరాలు తగ్గి, ఆశయాలు నెరవేరిన రోజే నిజమైన ప్రగతి సాధ్యమవుతుంది.



-వెంక గారి భూమయ్య,
సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ
9848559863

# ఒడిశా నైని బొగ్గు బ్లాక్ మర్మమేమిటి "?

తెలంగాణ రాష్ట్ర అధికార, ప్రతిపక్ష, మీడియా వర్గాలలోనైని బొగ్గు బ్లాక్ టెండర్ ప్రక్రియ చర్చనీయాంశంగా తెరమీదికి వచ్చింది.మొదటగాఎన్టీవీ రాష్ట్ర మంత్రి, మహిళా అధికారులపై అనైతిక కథనాలను ప్రసారం చేసింది.దానికి కలత చెందిన కలెక్టర్ల సంఘం పిర్యాదు చేసింది. వెంటనే పోలీస్ సిట్(స్పెషల్ ఇన్వెస్ట్ టీమ్)ని రంగంలోకి దించి ఎన్టీవీ ఇన్‌పుట్ ఎడిటర్‌ను అరెస్ట్ చేసింది. మీడియా ప్రతినిధులను అరెస్ట్ చేయడం భావ ప్రకటనహక్కుకు భంగకరమంటూ ప్రజా సంఘాలు ఖండించాయి.ప్రతిపక్ష టీఆరస్ నైని బొగ్గు బ్లాక్ టెండర్ చీకటి కోణాలపై విచారణకు డిమాండ్ చేసింది.ఆరోపణలను ఎదుర్కొన్న సదరు మంత్రి సగంసచ్చి బతుకుతున్నానని అవేదనవ్యక్తం చేశాడు. ఇక ఆంధ్రజ్యోతి పత్రికైతే కొత్తపలుకు శీర్షిక పేర రాదాకృష్ణ రాసిన "బొగ్గు కోసం నీచ కథనం" అంటూ పెద్ద కథనాన్ని ప్రచురించింది. అందులో కేంద్ర ప్రభుత్వం ఒడిశా రాష్ట్రంలోని నైని బొగ్గు బ్లాక్‌ను సింగరేణి కంపెనీకి కేటాయించింది.ఆ సమయంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీఆరస్ అదానీని ముందు పెట్టి ప్రతిమా శ్రీనివాస్ కు చెందిన కంపెనీకిబొగ్గు తవ్వకాల కాంట్రాక్టు పనులను అప్ప చెప్పాలని ప్రయత్నించింది.అప్పుడు ఎంపీగా ఉన్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తన తమ్ముడికి చెందిన "సుశీ హైటెక్ కంపెనీకి"బొగ్గు తవ్వకాల కాంట్రాక్టు టెండర్‌లలో అవకాశం ఇవ్వలేదని లేఖలు రాశాడు.దానితోటెండర్ ఖరారు చేయలేని పరిస్థితి వచ్చింది.ఇంతలోనే 2023 డిసెంబర్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.మరల నైని బొగ్గు బ్లాక్ తవ్వకాల పనులు మొదలైనవి. తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నైనీ బొగ్గుబ్లాక్‌ను సందర్శించి ఒడిశా రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడిమార్గం సుగమం చేశాడు.2025 ఏప్రిల్ 16న తన క్యాంప్ కార్యాలయం నుండి వర్చువల్ ప్రారంభం చేశాడు.ఇక నైని బొగ్గు బ్లాక్ మట్టి తొలగింపు పనుల కాంట్రాక్టును దక్కించుకోవడానికి సదరు కాంట్రాక్టు కంపెనీలు "ఫీల్డ్ విజిట్"(క్షేత్రస్థాయి సందర్శన) చేయాలని నిబంధన పెట్టారు.దానితో తమకు అనుకూలురైన వారికి కాంట్రాక్టు పనులను దక్కించు కోవడానికి ఫీల్డ్ విజిట్ ప్రతిపాదన పెట్టారని ఆరోపణలు వచ్చినవి. అందులో ఎన్టీవీ అధిపతి నరేంద్ర చౌదరి అల్లుడి వెన్సర్ కంపెనీ, మేఘా ఇంజనీరింగ్ కంపెనీకి జాయింట్ వెంచర్‌గా కాంట్రాక్ట్ పనులను అప్పజెప్పటానికే ఫీల్డ్ విజిట్ నిబంధన తెచ్చారని విమర్శలు వచ్చినవి.మరల కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా తన సోదరుడి సుశీ హైటెక్ కంపెనీకి ఫీల్డ్ విజిట్ అవకాశం ఇవ్వాలనిపట్టుబట్టాడు.చిన్న చిన్న చినుకులు పెద్ద వానగా కురిసినట్లుగా ఫీల్డ్ విజిట్ ప్రతిపాదన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరకు పోయి టెండర్ ఖరారు పనులు వాయిదా పడినవి. ఇంతలోనే ఎన్టీవీ రాష్ట్ర మంత్రి మహిళా అధికారిపై అనైతిక కథనాన్ని ప్రసారం చేసింది. ఆంధ్రజ్యోతి "బొగ్గు కోసం నీచకథనం" శీర్షికతో ఆర్కే రాసిన పెద్దకథనాన్ని ప్రచురించింది.ముఖ్యమంత్రి "ఆబోంతులు కొట్లాడి లేగ కాళ్లు విరిగొట్టిన మాదిరిగా మా రాష్ట్ర మంత్రుల గౌరవాన్నిఅపవాదు తెస్తున్నారని మండిపడ్డాడు.మంత్రులపై కథనాలను రాసే ముందు ముఖ్యమంత్రినైన నాతో నివృత్తి చేసుకోవాలని సూచించారు.ఇక ఉప ముఖ్యమంత్రి,ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క"నైని బొగ్గు బ్లాక్ టెండర్ ఖరారు ప్రక్రియను బెనిఫిట్ ఆఫ్ డౌట్ (విషయంపై అనుమానం ఉన్నప్పుడు అది నిజమేనా కదా?అని ఖచ్చితంగా తెలియకపోతే దానిని అనుకూలంగా తీసుకోవడం)కింద రద్దు చేస్తున్నామని తెలిపారు.



భారత ప్రభుత్వ నవరత్న కంపెనీ కోల్ ఇండియా లిమిటెడ్ (సీఐఎల్)కు అనుబంధ సంస్థ అయిన "సెంట్రల్ మైన్ ప్లానింగ్ డిజైన్ ఇన్స్టిట్యూట్ లిమిటెడ్"(సిఎంపిడిఐఎల్) నైనిని జియోలాజికల్ సర్వే చేసింది.ఒడిశా రాష్ట్రంలోని అంగుల్ జిల్లా, చెండిపద రెవిన్యూ శివారు,ఉపరితల వైశాల్యం 762.41 హెక్టార్లలో 455.18 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నట్లుగా తెలిపింది.గనుల నిల్వలను 378.64 మిలియన్ టన్నులుగా, సంగ్రహించదగిన నిల్వలు 340.78 మిలియన్ టన్నులుగా పేర్కొంది.క్వారీ లోతు 550 మీటర్లు, హార్డ్ ఓట్ 870.67 మిలియన్ క్యూబిక్ మీటర్స్ గా,మొత్తం ఓబీ(మట్టి తొలగింపు)878.28 మిలియన్ క్యూబిక్ మీటర్స్ గా,సగటు స్ట్రిప్పింగ్ నిష్పత్తి 2.58 క్యూబిక్ టన్నులుగా,బొగ్గు సగటు గ్రేడ్‌జీ-10,కిలో బొగ్గు 4,300 కేలరీల స్థూల కిలోరిఫిక్ విలువ (జీసీవీ) ఉంటుందని,జీవిత కాలం 36సంవత్సరాలుగా, ఆరుగ్రామాల పునరావాసం కోసంరూ.115 కోట్లు, ప్రాజెక్ట్ ఖర్చు రూ.478.85 కోట్లు,భూమి అవసరం 912.799 హెక్టార్లు,అందులో అటవీ భూమి 783.275 హెక్టార్లు,అటవేతర భూమి 129.524 హెక్టార్లుగా నివేదించింది.అయితే ఒడిశా రాష్ట్రంలో "మహానది కోల్ ఫీల్డ్స్ లిమిటెడ్ ఉంది.ఇది మినీ నవరత్న కంపెనీ.2024-2025లో 225.17 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించింది.అట్టి నైని బొగ్గు బ్లాక్ లో ఎంసిఎఫ?ల్ తో బొగ్గు ఉత్పత్తి పనులను కొనసాగించకుండా ప్రైవేటు సంస్థలకు అప్పజెప్పారు.భారత ప్రభుత్వం బొగ్గు మంత్రిత్వ శాఖ ఫైల్ నెంబర్ 130/6/8/2007- సీఏ- 1, తేది 25/07/2007 న జాయింట్ వెంచర్ కంపెనీలైన"గుజరాత్ మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్"(జీఎండీసీఎల్),"పాండిచ్చేరి ఇండస్ట్రియల్ ప్రమోషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్" (పీఐపిడిఐసీఎల్)లకు కేటాయించారు. బొగ్గు గనుల జాతీయకరణ చట్టం 1973, సెక్షన్ 3(3)(ఎ)(ఱ) మరియు రాష్ట్ర ప్రభుత్వం బొగ్గు గనులను సవరించిన విధానాలను అనుసరించి ప్రభుత్వ కంపెనీ డిస్పెన్సేషన్ కింద "నైని కోల్ కంపెనీ లిమిటెడ్ (ఎన్సిసిఎల్)పేర కేటాయించారు. దాని బొగ్గును అంగుల్ ఒడిశా లేదా దుమ్ కైన్ సమీపంలో జార్ఖండ్‌లో ప్రతిపాదిత 1500 - 2000మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రంకు సరఫరా చేసే లక్ష్యంగా తెలిపారు.కాని దాదాపు ఏడు సంవత్సరాల పిదప జీఎండీసీఎల్ ,పిఐపిడిఐసీఎల్‌ల నుండి కేటాయింపును ఉపసంహరించుకున్నారు.

నైని బొగ్గు బ్లాక్ ను కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ 2015 ఆగస్ట్ 13 న సింగరేణి కంపెనీకి పునః కేటాయించింది.మైన్ డెవలపర్ కమ్ ఆపరేటం (ఎండీఓ)ప్రతిపాదికన సింగరేణి తీసుకుంది. మంచిర్యాల జిల్లా జైపూర్ దగ్గరి"2ఱ6=1200 మెగావాట్ల "సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ (ఎస్టీపీపీ) మరియు కొత్తగా నిర్మించబోయే 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్‌కేంద్ర బొగ్గు సరఫరా గురించి కేటాయించారు.ఇప్పటికే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2016 ఆగస్ట్ 7న ఎస్టీపీపీని దేశానికి అంకితం చేశారు.వాస్తవంగానైని బొగ్గు బ్లాక్ బొగ్గును రవాణా చేసుకుని ఎస్టీపీపీకివాడుకోవడం లాభదాయకం కాదు.ఎందుకంటే?నైని బొగ్గు బ్లాక్ బొగ్గును రోడ్ మార్గం ద్వారా రవాణా చేసుకోవడానికి 816 కిలో మీటర్ల దూరం ఉంటుంది. రైల్వే వ్యాగిన్ల ద్వారా రవాణా చేసుకోవడానికి "జరపాడ రైల్వే సైడింగ్ ప్రణాళికతో 60 కిలోమీటర్ల రైల్వే మార్గం నిర్మించుకోవాలి.ఇప్పటికే ఎస్టీపీపీ ఉత్పత్తి వ్యయాన్ని/నష్టాలను తగ్గించుకోవడానికి వంతెన నిర్మాణాన్ని పొడిగించాలని సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ (సీఏఏ)సూచించింది. నైని బొగ్గుబ్లాక్‌లో నిజానికి 2021-2022 లోనే బొగ్గు ఉత్పత్తి కావలసి ఉన్నప్పటికీ ఇప్పటికే నాలుగు సంవత్సరాలు ఆలస్యం అయిందని "నీతి ఆయోగ్" పేర్కొంది.సింగరేణి థర్మల్‌పవర్ ప్రాజెక్టుకు 10 కిలోమీటర్ల నుండి 60కిలోమీటర్ల పరిధిలో రోజుకు దాదాపు లక్షా యాభై వేల టన్నుల బొగ్గు ఉత్పత్తిని తీసే బొగ్గుగనులు ఉన్నవి.తలాపునే 15 కిలో మీటర్ల దూరంలో ఇందారం, శ్రీరాంపూర్, రామక్రిష్ణాపూర్ ఓపెన్ కాస్ట్ గనులు ఉన్నవి.అయినప్పటికీ 816 కిలోమీటర్ల దూరంలో ఉన్న నైనీ బొగ్గు బ్లాక్ నుండి బొగ్గు రవాణా చేసుకోవడంలో మర్మమేమిటో ప్రజలకు అంతుబట్టడం లేదు.

గత 15 రోజులుగా నైని బొగ్గు బ్లాక్ టెండర్ల కాంట్రాక్టు పనుల కేటాయింపుల్లో రాష్ట్ర మంత్రుల్లో విభజన రేఖ ఏర్పడింది.టెండర్ల పనులకేటాయింపు ప్రక్రియను తప్పు పట్టిన మంత్రిపై అపవాదు అనైతికత కథనాన్ని ఎన్టీవీ ఛానల్ ప్రసారం చేసింది. దానికి పోటీగా ఆంధ్రజ్యోతి ""బొగ్గుకోసం నీచ కథనం" ను ప్రచురించింది.మీడియా రెండు శిబిరాలుగా చర్చోపచర్చలు చేస్తుంది.ఇక ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి "రెండు అంబోతులు కొట్లాడి లేగ కాళ్లు విరిగొట్టిన చందంగామీడియా రాష్ట్ర మంత్రుల పైన కథనాలు రాస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. మీడియా కథనాలను ముఖ్యమంత్రిగా ఖండించడమో లేదా విచారణకు ఆదేశించడమో చేయాలి. కాని మీడియాను అంబోతులుగా, మంత్రులనులేగదూడలుగా ఉపమానం చేయడాన్ని ప్రజలు నవ్వుకుంటున్నారు. నైని బొగ్గు బ్లాక్ టెండర్‌లలో జరిగిన అవకతవకలపై కేంద్ర బొగ్గు గనులు,గనులశాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి కూడాస్పందించారు. తెలంగాణ ప్రభుత్వం సమ్మతిస్తేఒడిశాలోని నైని బొగ్గు బ్లాక్ టెండర్ పై సీబీఐ (సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్)విచారణకు ఆదేశిస్తామనిప్రకటించారు. నైని బొగ్గు బ్లాక్ టెండర్‌లలో అక్రమాలు జరిగాయని వచ్చిన ఆరోపణల దృష్ట్యా సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు టెండర్ ను రద్దు చేసింది.భారత ప్రభుత్వ బొగ్గు గనుల మంత్రిత్వ శాఖనేమోఫైల్ నెంబర్ సిఏ- 28/1/2026 సీఏ ఆదేశాలతో ద్విసభ్య కమిటీతో విచారణ జరిపి మూడు రోజుల్లో నివేదిక ఇవ్వాలని కోరింది.ఇక్కడ సింగరేణి కంపెనీ మనుగడను కాంక్షించే ప్రజలు,కార్మికులు, నైని బొగ్గు బ్లాక్ తవ్వకాలపై సీబీఐ విచారణకు ఆదేశిస్తూనే తెలంగాణ రాష్ట్రంలోని""సింగరేణి కంపెనీ డబ్బులతో భూగర్భ పరిశోధన చేసి బొగ్గు ఉత్పత్తికి సిద్ధంగా ఉన్న మణుగూరు పికె ఓసీపీ,తాడిచర్ల బ్లాక్ -2,పెనుగడప, కోయగూడెం,సత్తుపల్లి బొగ్గు బ్లాక్‌లను టెండర్/బిడ్డింగ్ ప్రక్రియలు లేకుండా "ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్"(ప్రభుత్వ సంస్థ)కు కేటాయింప చేసి సింగరేణి అభివృద్ధికి తోడ్పడాలని కోరుచున్నారు.



మేరుగు రాజయ్య
సెల్ నంబర్
9441440791

## మీకు నిరంతరం ఈ సంకేతాలు కనిపిస్తున్నాయా..?

***అయితే గుండె పోటు లక్షణాలు కావచ్చు జాగ్రత్త..!***



ఏదైనా ఒక అనారోగ్య సమస్య వచ్చే ముందు మనకు కొన్నిలక్షణాలను చూపిస్తుంది. ఈ లక్షణాలు ముదిరే వరకు మనకు అనారోగ్య సమస్య ఉందనే తెలియదు. కొన్ని రకాల అనారోగ్య సమస్యలు అప్పటిక ప్పుడు వచ్చినా కొన్ని మాత్రం మనకు ముందు నుండే సంకేతా లను, లక్షణాలను కనబరుస్తూ ఉంటాయి. అలాంటి అనారోగ్య సమస్యల్లో గుండెపోటు ఒకటి. మన శరీరంలో ముఖ్యమైన అవయవాల్లో గుండె ఒకటి. హృదయ స్పందన ప్రతి ఒక్కరి జీవితానికి చాలా ముఖ్యమైనది. గుండెపోటు వచ్చే శరీరం నిరంతరం సంకేతాలను ఇస్తూనే ఉంటుంది. ఈ సంకేతాలను అర్థం చేసుకోకపోవడం వల్ల, నిర్లక్ష్యం చేయడం వల్ల సమస్య తీవ్రమై కొందరు ప్రాణాలను కూడా విడుస్తున్నారు. వైద్యులు చెబుతున్న ప్రకారం గుండెపోటు రాకముందు శరీరం వివిధ సంకేతాలను ఇస్తుంది. ఈ సంకేతాలపై శ్రద్ధ వహించడం వల్ల మనం గుండెపోటు బారిన పడకుండా ఉండవచ్చు. అలాగే శరీర ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు. గుండెపోటు వచ్చే ముందు మన శరీరం కనబరిచే లక్షణాల గురించి తెలుసుకుందాం.

**ఛాతిలో ఒత్తిడిగా..**

గుండెపోటు వచ్చే ముందు కొందరిలో ఛాతిలో ఒత్తిడిగా ఉంటుంది. దీనిని ఆంజినా అని కూడా పిలుస్తారు. ఈ సమయంలో ఊపిరాడకుండా ఉండడంతో పాటు ఆందోళనగా ఉంటుంది. గుండెకు రక్తప్రసరణ, ఆక్సిజన్ సరఫరా సరిగ్గా జరగనప్పుడు ఇలా జరుగుతుంది. తరచూ ఛాతిలో నొప్పి రావడం, ఒత్తిడి ఇలాగే కొనసాగడం వల్ల గుండెపోటు వచ్చే అవకాశం ఉంది. అలాగే ఆకస్మాత్తుగా తలతిరగడం, చలి చెమటలు పట్టడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించడం మంచిది. అలాగే ఆహారం సరిగ్గా తీసుకు న్నప్పటికీ నీరసంగా ఉంటుంది. ఇది కూడా గుండె సమస్యకు సంకేతం కావచ్చు. గుండెతో పాటు ఊపిరితిత్తులు కూడా రక్తప్రసరణ లోపం వల్ల ప్రభావితం అవుతాయి. రక్తప్రసరణ సాఫీగా సాగకపోవడం వల్ల శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తుతాయి. శ్వాస సరిగ్గా తీసుకోలేకపోవడం కూడా గుండెపోటు వచ్చే ముందు కనిపించే లక్షణాల్లో ఒకటి.

**సరైన ఆహారాన్ని తీసుకోవాలి..**

చక్కటి ఆహారాన్ని తీసుకున్నప్పటికి అలసటగా ఉంటుంది. గుండెకు రక్తప్రసరణ తక్కువగా ఉండడం వల్ల ఇలా జరుగుతుంది. ధమనుల్లో అడ్డంకులు ఏర్పడడం వల్ల కూడా ఇలా జరగవచ్చు. ఇక గుండెపోటు వచ్చే ముందు కనిపించే లక్షణాల్లో నిద్రలేమి కూడా ఒకటి. నిద్రలేమి ఇతర అనారోగ్య సమస్యలకు కూడా దారితీస్తుంది. కనుక నిద్రలేమి సమస్య తలెత్తిన వెంటనే వైద్యుడిని సంప్రదించడం మంచిది. ఇటువంటి లక్షణాలు కనిపించిన వెంటనే అలస్యం చేయకుండా గుండె సంబంధిత వైద్యుడిని సంప్రదించాలి. ఎలక్ట్రో కార్డియోగ్రామ్, రక్తపరీక్షలు చేయించుకోవడం మంచిది. ఈ లక్షణాలు గుండెపోటు కారణంగా వచ్చాయా లేదా ఇతర అనారోగ్య సమస్యల కారణంగా వచ్చాయా అని నిర్ధారించుకోవాలి. ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించాలి. పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం, తగినంత శారీరక శ్రమ ఉండేలా చూసుకోవడం చేయాలి. ఒత్తిడి, ధూమపానం, మద్యపానం వంటివి మానేయాలి. అలాగే జన్యుపరగంగా రక్తపోటు, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్, గుండె జబ్బులు వచ్చే అవకాశం ఉంటే తరచూ పరీక్షలు చేయించుకోవడం మంచిది.

## మార్కెట్



## భారీగా పతనమైన సెన్సెక్స్..

### 6 లక్షల కోట్లు నష్టం..

భారతీయ స్టాక్ మార్కెట్ శుక్రవారం భారీగా నష్టపోయింది. సెన్సెక్స్ 800 పాయింట్ల నష్టాన్ని చవిచూసింది. ఉదయం సెన్సెక్స్ స్వల్ప లాభాలతో 82,335.94 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. తర్వాత నెమ్మదిగా నష్టాల్లోకి చేరుకుంది. ఒక దశలో 800 పాయింట్ల వరకు నష్టపోయింది. చివరకు 769.67 పాయింట్లు (1 శాతం) నష్టపోయిన సెన్సెక్స్.. 81,537.70 వద్ద ముగిసింది.నిఫ్టీ కూడా 241.25 పాయింట్లు నష్టపోయి 25,048.65 వద్ద ముగిసింది. మొత్తంగా స్టాక్ మార్కెట్ ఒక్క రోజులోనే దాదాపు రూ.6 లక్షల కోట్లు నష్టపోయింది. గ్లోబల్ పాలిటిక్స్, ఫారిన్ ఇన్వెస్టర్లు తమ పెట్టబడులు వెనక్కు తీసుకోవడం, అమెరికా-యూరప్ వద్ద టారిఫ్ వార్ వంటి కారణాలవల్ల స్టాక్ మార్కెట్లు బాగా నష్టపోయాయి. విదేశీ ఇన్వెస్టర్లు ఈ నెలలోనే రూ. 36,591 కోట్ల విలువైన షేర్లను అమ్మేశారు. ప్రస్తుతం బీఎస్ఈ కంపెనీల మార్కెట్ విలువ రూ.452 కోట్లకు చేరుకుంది. డాలరుతో రూపాయి మారక విలువ 91.93తో అత్యంత కనిష్ట స్థాయికి చేరుకుంది. 0.02 శాతం రూపాయి నష్టపోయింది. సెన్సెక్స్ 30 సూచీలో యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫిన్ సర్వ్, ఎటెర్నల్, అదానీ పోర్ట్స్, ఇండిగో వంటి సంస్థలు భారీగా నష్టపోయాయి. టెక్ మహీంద్రా, టీసీఎస్, ఇన్ఫోసిస్, హిందుస్థాన్ యునీలీవర్, ఏషియన్ పెయింట్స్ సంస్థల షేర్లు లాభపడ్డాయి. బంగారం ఔన్స్ ధర 4,926 డాలర్ల వద్ద కొనసాగుతుండగా, అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ ధర 64.79 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## ఆవ నూనె మన ఆరోగ్యానికి....

# మేలు చేస్తుందా..?

**మనం మన వీలు, రుచిని బట్టి అనేక రకాల వంట నూనెలను వాడుతూ ఉంటాం. మనం వాడే వివిధ రకాల వంట నూనెలలో ఆవాల నూనె ఒకటి. దీనిని ఉత్తర భారతదేశంలో ఎక్కువగా వాడతారు. ఎంతోకాలంగా ఆవాల నూనెను వంటకాలల్లో వాడుతున్నారు. కొందరు దీనిని చర్మ సంరక్షణ కొరకు కూడా వాడతారు. అయితే వంటల్లో ఆవాల నూనెను వాడడం మంచిదేనా.. దీనిని దీర్ఘకాలం పాటు వాడడం వల్ల గుండె జబ్బులు వస్తాయా.. అన్న సందేహాలు కూడా మనలో చాలా మందికి వస్తూనే ఉంటాయి. ఫెడరల్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ వంటి ఇతర దేశ సంస్థలు ఆవాల నూనె బాహ్య వినియోగానికే పనికి వస్తుందని చెబుతున్నారు. అయితే భారతీయ అధ్యయనాలు ఆవాల నూనె గుండెకు మంచిదని సిఫార్సు చేస్తూ ఉంటాయి. అసలు ఆవాల నూనె గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుందా.. లేదా.. దీనిని ఆహారంగా తీసుకోవచ్చా.. అధ్యయనాలు దీని గురించి ఏం చెబుతున్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.**



**గుండె పోటు ప్రమాదం తగ్గే చాన్స్..**

ఆవాల నూనెలో అధిక స్థాయిలో యురుసిక్ ఆమ్లం ఉంటుంది. దాదాపు 30 నుండి 50 శాతం వరకు యురుసిక్ ఆమ్లం ఉంటుంది. ఇది మోనో అన్‌శాచురేటెడ్ ఒమెగా 9 కొవ్వు ఆమ్లం. యురుసిక్ ఆమ్లాన్ని ఎక్కువగా తీసుకోవడం వల్ల మయోకార్డియల్ లిపిడోసిస్ కు దారి తీస్తుంది. ఇది గుండె కండరాల్లో కొవ్వు పేరుకు పోయే ఒక పరిస్థితి. ఇటువంటి వివాదం ఉన్నప్పటికీ భారతదేశంలోని కార్డియాలజికల్ కమ్యూనిటీ వారు చాలా కాలంగా ఆవనూనెను సమర్థిస్తున్నారు. ఆవనూనెను వంటలల్లో వాడడం వల్ల కరోనరీ హార్ట్ డిసీజ్ ప్రమాదం 70 శాతం వరకు తగ్గుతుందని తేలింది. ఆవనూనెలో అధిక MUFA కంటెంట్ ధమనుల నుండి చెడు కొలెస్ట్రాల్ ను తొలగించడానికి సహాయపడుతుంది. అథెరోస్క్లెరోసిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**బీపీ తగ్గేందుకు..**

అలాగే ఆవనూనె అధిక పొగబిందువును కలిగి ఉంటుంది. సుమారు 250 డిగ్రీ సెంటిగ్రేడ్ వరకు వేడి చేసినప్పటికి విషపూరిత సమ్మేళనలుగా విచ్చినం కాదు. ఇది భారతీయ వంటగదుల్లో వాడుకోవడానికి సురక్షితంగా ఉంటుంది. ఆవాల నూనెను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తనాళాల స్థిస్థాపక మెరుగుపడుతుంది. దీంతో రక్తపోటును నిర్వహించడంలో సహాయపడుతుంది. ఇలా ఆవాల నూనె గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుందని పరిశోధకులు చెబుతున్నారు. అయితే ఆవాల నూనె ప్రయోజనాలను అందిస్తున్నప్పటికీ దీనిని వాడడం వల్ల దుష్ప్రభావాలు లేకపోలేదు. దీని అధిక వినియోగం, సరికాని ఉపయోగం హానిని కలిగిస్తుంది.

**ఎవరు తీసుకోకూడదు..**

ఆవాల నూనె వినియోగం మయోకార్డియల్ లిపిడోసిస్ మానవుల్లో రావడానికి ఆధారాలు తక్కువగా ఉన్నప్పటికీ గుండె జబ్బులు ఉన్న వ్యక్తులు దీనిని తీసుకోకపోవడమే మంచిది. ఆవాల నూనెలో అధికంగా ఉండే యురుసిక్ ఆమ్లం గుండెకు హానిని కలిగిస్తుంది. గుండె అనారోగ్యంతో బాధపడే వారు యురుసిక్ ఆమ్లం రకాల ఆవాల నూనెను ఉపయోగించడం మంచిది. సున్నితమైన చర్మం ఉన్నవారు, శిశువులకు ఆవాల నూనెను చర్మంపై రాయడం వల్ల ఎరిథెమా ( ఎర్రగా మారడం) లేదా బొబ్బలు రావడం జరుగుతుంది. ఇక ఆర్జిమోన్ నూనెతో కల్తీ చేయబడిన ఆవాల నూనె అంటువ్యాధి డ్రాప్సీకి కారణమవుతుంది. ఇది తీవ్రమైన గుండె వైఫల్యానికి దారి తీస్తుంది. ఆవాల నూనె మన గుండె ఆరోగ్యానికి మేలు చేసేదే అయినప్పటికీ దీనిని తక్కువ పరిమాణంలో తీసుకోవడం చాలా అవసరం. ఒక వ్యక్తి రోజుకు 15 నుండి 20 మి.లీ ఆవ నూనెను మాత్రమే తీసుకోవాలి. ఆవనూనె ఆరోగ్యకరమైన వంటనూనె అయినప్పటికీ దానిని తీసుకునే విధానం, నియంత్రణ, నూనె నాణ్యతను దృష్టిలో ఉంచుకోవడం కూడా అవసరమని నిపుణులు తెలియజేస్తున్నారు.

## కార్పొరేట్ స్థాయిలో బొట్టుగూడ ప్రాథమిక ఉన్నత పాఠశాల : కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్లగొండ ప్రతినిధి జనవరి 23(నినాదం) :**

నల్గొండ జిల్లా కేంద్రంలోనిర్మించిన బొట్టుగూడ కోమటిరెడ్డి ప్రతీక్ ప్రభుత్వ ప్రాథమిక,ఉన్నత పాఠశాల కార్పొరేట్ స్థాయిలో బాగుందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం అయన బొట్టు గూడా కోమటి రెడ్డి ప్రతీక్ ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల నిర్మాణం కార్పొరేట్ స్థాయిలో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఉందని ఈ సందర్భంగా ఆయన అన్నారు .తరగతి గదులు, లైబ్రరీ తదితర గదులను ఆయన తిరిగి పరిశీలించారు. తరగతి గదుల్లో వేసిన రంగులు, విద్యార్థులకు ఏర్పాటుచేసిన ఆట వస్తువులు, ల్యాబ్, లైబ్రరీ పుస్తకాలు చదువు పట్ల ఆసక్తిని పెంచే విధంగా ఏర్పాటు చేసిన చిత్రాలు, స్లోగన్స్ అన్ని బాగుండడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ వెంట రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, ఆర్ అండ్ బి డిప్యూటీ ఇంజనీర్ గణేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## వైభవంగా శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి రథోత్సవం

**మిర్యాలగూడ జనవరి 23ని(నాదం) :**

మిర్యాలగూడ పట్టణం బంగారుగడ్డలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో నిర్వహిస్తున్న ఆత్మార్పణ దివ్యహిత మహా కుంభాభిషేకమహోత్సవం, అమ్మవారి రథోత్సవం శుక్రవారం అత్యంత వైభవంగానిర్వహించారు. శుక్రవారం తెల్లవారుజామున 5 గంటలకు ఉత్సవమూర్తులకు పంచామృతాభిషేకములు, పవిత్ర నది జలాల 1080 ప్రధాన కలశాలను భక్తుల శిరస్సున ధరించి గరగ నృత్యములు, వివిధ మంగళ వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించారు. మహా ప్రసాదము, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు, అమ్మవారి రథోత్సవం వైభవంగా నిర్వహించారు. పవిత్ర కుంభాభిషేకములో పెనుగొండ క్షేత్ర వాసవి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ ప్రజ్ఞానందా సరస్వతి బాలస్వామి, శ్రీశ్రీశ్రీ వామన శ్రమ స్వామీజీ వైశ్య గురుమఠం పీఠాధిపతులు పూజలు నిర్వహించారు. వాసవి మాత ఆలయ ఆస్థాన సిద్ధాంతి ఆగమ శిరోమణి బ్రహ్మశ్రీ పీసపాటి లక్ష్మీ గణపతి శాస్త్రిచే మహోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, గుడిపాటి నవీన్, డాక్టర్ బండారు కుశలయ్య, కర్నాటి లక్ష్మీనారాయణ, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, రామ్ శేఖర్, గందె రాము, రంగా శ్రీనివాస్,



ఆలయ కమిటీ సభ్యులు ఇడుకుళ్ళ జగదీష్ శ్రావణి, కర్నాటి రమేష్, చిల్లంచర్ల చంద్రశేఖర్, కొందూరు రంగయ్య, గౌరు విజయకుమార్, కమిటీ సభ్యులు, రైస్ మిల్లర్లు, క్లాత్, కిరాణం, అసోసియేషన్ బాధ్యులు, మిర్యాలగూడ పట్టణ పరిసర గ్రామాల ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో రథోత్సవంలో పాల్గొన్నారు.

## జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలి

### కలెక్టర్ బి. చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్

**నల్లగొండ ప్రతినిధి జనవరి 23( నినాదం ) :**

చెరువుగట్టు బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ చెప్పారు. శుక్రవారం ఆయన నార్కెట్పల్లి మండలం చెరువుగట్టులో జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ తో కలిసి చెరువు గట్టు బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాట్లను పర్యవేక్షించారు . చెరువుగట్టు బ్రహ్మోత్సవాల సందర్భంగా భారీగా భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుద్ధ్యం, త్రాగునీరు, విద్యుత్ సరఫరా వంటి కీలక ఏర్పాట్లు నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్ల నిర్వహణ, తాత్కాలిక షెడ్లు, వైద్య శిబిరాలు, అంబులెన్స్ సదుపాయాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అగ్నిమాపక, పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, ఆరోగ్య శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు.మహిళలు, వృద్ధులు, వికలాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని అన్నారు.పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి, నిరంతర శుభ్రత చర్యలు చేపట్టాలని, త్రాగునీరు సరిపడా ఉండేలా ట్యాంకర్లు ఏర్పాటు చేశామని తెలిపారు.విద్యుత్ అంతరాయం లేకుండా బ్యాకప్ ఏర్పాట్లు ఉన్నాయన్నారు. ట్రాఫిక్ జామ్‌లు నివారించేందుకు పార్కింగ్ ప్రాంతాలు, రూట్ మ్యాపింగ్‌ను ముందుగానే సిద్ధం చేసినట్లు చెప్పారు. బ్రహ్మోత్సవాలు భక్తులందరికీ సుఖశాంతులతో సాగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలు కూడా అధికారులకు సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఉత్సవాలు ముగిసే వరకు ఏర్పాట్లను క్షుణ్ణంగా పర్యవేక్షిస్తూ అవసరమైనచోట తక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, డి.ఎస్.పి శివరాంరెడ్డి ,ఆలయ ఈవో మోహన్ బాబు, ఇతర అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.



## అధికంగా కొలెస్ట్రాల్ సమస్యతో

# బాధపడుతున్నారా..?

నేటి తరుణంలో మనలో చాలా మంది అధిక కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్నారు. మారిన ఆహారపు అలవాట్లు, జీవన శైలి, అధిక బరువు, శారీరక శ్రమ లేకపోవడం వంటి వివిధ కారణాల వల్ల అధిక కొలెస్ట్రాల్ సమస్య తలెత్తుతుంది. వయసు పైబడిన వారితో పాటు యువతలో కూడా మనం ఈ సమస్యను చూడవచ్చు. అధిక కొలెస్ట్రాల్ సమస్యను అస్సలు నిర్లక్ష్యం చేయకూడదు. దీని వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అంతేకాకుండా మొత్తం శరీర ఆరోగ్యంపై అధిక కొలెస్ట్రాల్ ప్రభావాన్ని చూపిస్తుంది. కనుక కొలెస్ట్రాల్ స్థాయిలు ఇంకా పెరగకుండా మనల్ని మనం కాపాడుకోవాలి. అధిక కొలెస్ట్రాల్ స్థాయిలు ఉన్నవారు కొన్ని ఆహారాలకు దూరంగా ఉండడం మంచిది. వీటిని తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు ఇంకా పెరిగే అవకాశం ఉంది. కనుక కొలెస్ట్రాల్ ఉన్న ఆహరాలను తీసుకోవడం పరిమితం చేయాలి. అధిక కొలెస్ట్రాల్ స్థాయిలతో బాధపడే వారు పరిమితంగా తీసుకోవాల్సిన ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.



**పాలు, పాల ఉత్పత్తులు..**

అధిక కొలెస్ట్రాల్ తో బాధపడే వారు పాలు, పాల ఉత్పత్తులను తీసుకోవడం తగ్గించాలి. వీటిలో సంతృప్త కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిలను వేగంగా పెంచుతాయి. ముఖ్యంగా వెన్నను తీసుకోవడం తగ్గించాలి. ఒక టేబుల్ స్పూన్ వెన్నలో 7.3 గ్రాముల సంతృప్త కొవ్వు ఉంటుంది. సాధారణంగా మనం తీసుకునే ఆహారంలో 6 శాతం కంటే ఎక్కువగా సంతృప్త కొవ్వులు లేకుండా చూసుకోవాలి. ఉదాహరణకు మనం 2,000 క్యాలరీల ఆహారం తీసుకుంటే దానిలో 11 నుండి 13 గ్రాముల కంటే సంతృప్త కొవ్వులు తక్కువగా ఉండేలా చూసుకోవాలి. కనుక పాలు, పాల ఉత్పత్తులను తీసుకునే విషయంలో జాగ్రత్తగా ఉండాలి. శరీరంలోకి సంతృప్త కొవ్వులు ఎక్కువగా వెళ్లకుండా చూసుకోవాలి.

**మాంసం..**

అదే విధంగా అధిక కొలెస్ట్రాల్ తో బాధపడే వారు మాంసాన్ని తీసుకోవడం కూడా తగ్గించాలి. దీనిని ఎక్కువగా తీసుకోవడం వల్ల కొలొరెక్టల్ క్యాన్సర్ ప్రమాదం పెరుగుతుంది. మాంసంలో కూడా సంతృప్త కొవ్వులు ఉంటాయి. ప్రాసెస్ చేసిన మాంసాన్ని తీసుకోవడం కూడా తగ్గించాలి. వీటిలో కొవ్వులతో పాటు ప్రిజర్వేటివ్స్, రసాయనాలు కూడా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ పెరగడంతో పాటు క్యాన్సర్ వచ్చే అవకాశాలు కూడా పెరుగుతాయి. ఇక వేయించిన ఆహారాలను కూడా తీసుకోవడం తగ్గించాలి. వీటిలో అధిక మొత్తంల క్యాలరీలతో పాటు ట్రాన్స్ ఫ్యాట్స్ కూడా ఎక్కువగా ఉంటాయి. ఇవి గుండెకు హానిని కలిగిస్తాయి. కనుక నూనెలో వేయించిన ఆహారాలను తీసుకోవడం అంత మంచిది కాదు. బదులుగా ఎయిర్ ఫ్రైయర్ ను వాడడం మంచిది. అలాగే ఆలివ్ నూనెతో పాన్ లో వేయించి తీసుకోవడం మంచిది. అధిక కొలెస్ట్రాల్ తో బాధపడే వారు ఈ ఆహారాలను తీసుకోవడం తగ్గించడం ద్వారా కొలెస్ట్రాల్ స్థాయిలు మరింత పెరగకుండా కాపాడుకోవచ్చు. జీవనశైలిలో, ఆహారపు అలవాట్లల్లో మార్పులు చేయడం చాలా కష్టం. అయితే కొలెస్ట్రాల్ ను పెంచే ఆహారాలను తీసుకోవడం పరిమితం చేయడం వల్ల శరీర ఆరోగ్యంతో పాటు గుండె ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చు.

## మిర్యాలగూడ ఎంఇఓగా ధర్మానాయక్



**మిర్యాలగూడ జనవరి 23(నినాదం):**

మిర్యాలగూడ మండల విద్యాధికారిగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.ధర్మానాయక్ శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఉపాధ్యాయులు, సంఘాలు, అధికారులు, ప్రజా ప్రతినిధుల అందరి సహకారం తో మండల విద్యాశాఖను బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు. నూతన ఎంఇఓకు పిఆర్టీయు టీయస్ మిర్యాలగూడ అర్బన్ శాఖ స్వాగతం పలికి అభినందించారు. కార్యక్రమంలో పిఆర్టీయు టీయస్ మిర్యాలగూడ అర్బన్ శాఖ అధ్యక్ష ప్రధానకార్యదర్శులు మునగాల రాంరెడ్డి, అనుముల సైదిరెడ్డి, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం మెంబర్ పాదూరి యాదగిరి రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గుత్తికొండ సుదర్శన్ రెడ్డి, కురువ, రాష్ట్ర,జిల్లా, మండల బాధ్యులు వెంకటరమణాచారి, కళమ్మ , హబీబా, జయంతి, మచ్చ రఘు ,ఫిరోజ్ , సైదిరెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థుల చదువు పట్ల తల్లిదండ్రులు దృష్టి సారించాలి

***: జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి బాలునాయక్***



**సూర్యాపేట ప్రతినిధి జనవరి 23 ( నినాదం)**

తల్లిదండ్రులు తమ పిల్లల చదువుల పట్ల దృష్టి సారించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి భాను నాయక్ అన్నారు. శుక్రవారం పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ పెరుమాళ్ళ యాదయ్య అధ్యక్షతన నిర్వహించిన పేరెంట్స్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే వార్షిక పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి తమ ఫలితాలను సాధించాలని తెలిపారు. పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడిని అధిగమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రసాద్, వాసు, గురవయ్య, కృష్ణ, నవీన్, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలి

**కోదాడ,జనవరి22(నినాదం):**



త్రిపురవరం క్లస్టర్ పరిధిలోని త్రిపురవరం , పాలారం, చనుపల్లి వసంతపురం , వాయిల సింగారం రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఏఈఓ అన్వేష్ అన్నారు. అవగాహన లేక రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం లేదని నిర్లక్ష్యం వహిస్తే రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ పథకాలకు లభించవన్నారు. ప్రతి రైతు ఆధార్ కార్డు పట్టాదారు పాస్ పుస్తకం ఆధార్ లింక్ ఫోన్ తో మీసేవ కేంద్రంలో ఏఈఓను అధికారిని సంప్రదించాలని కోరారు.

## ఎమ్మెల్యే ఆశీస్సులతో అభివృద్ధి సంక్షేమానికి పట్టం కట్టండి

**- జనమే తన బలం... బలగం**

**- 13వ వార్డు బరిలో యువ నాయకుడు సిద్ధ తిరుపతి**

**- అవినీతి అంటని అరుదైన నాయకుడు సిద్ధ తిరుపతి**

**సుల్తానాబాద్, జనవరి 24 (నినాదం):**

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారా వు ఆశీస్సులతో 13వ వార్డు మరింత అభివృద్ధి చే స్తానని, 13వ వార్డు బరిలో ఉంటున్నానని ఆశీర్వ దించాలని యువ నాయకుడు సిద్ధ తిరుపతి ప్రజ లను కోరారు. 13వ వార్డు పై అవగాహన కలిగి ఉ న్నానని, ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు గుర్తిం చి, వాటిని ఎమ్మెల్యే దృష్టి తీసుకెళ్లి వెను వెంటనే పరిష్కరిస్తానని అన్నారు. వార్డు ప్రజలకు ఏ కష్ట మొచ్చిన తాను అందుబాటులో ఉండి వారి కష్టా లను తీరుస్తూ కాలనీ వాసులకు మంచి చేస్తూ చే దోడువాదోడుగా, ఎల్లవేళలా తోడుగా ఉంటానని అన్నాడు. కౌన్సిలర్ గా తనను గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తాను అని, సేవకుడిగా పనిచే స్తానని ప్రజలను కోరారు. మీ ప్రాంత బిడ్డగా, అం దరికీ సుపరిచితుడు అయినా తనను ఆదరించి మీ అమూల్యమైన ఓటుతో గెలిపిస్తే 24 గంటలు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ప్రజల ముందుకు వస్తున్నానని, సేవ చేయడానికి మాత్రమే రాజకీయాల్లోకి వస్తున్నాను అని, ప్రజ లు గమనించి ఆశీర్వదిస్తే వార్డును మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు.



## మచ్చ బొల్లారం డివిజన్‌ను అన్ని విధాల అభివృద్ధి చేస్తా



**కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్**

**అల్వాల్, జనవరి23 (నినాదం) :** మచ్చ బొల్లారం డివిజన్ అన్ని విధాల అభివృద్ధి కృషి చేస్తున్నానని కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ అన్నారు. మచ్చ బొల్లారం డివిజన్ ఎంఎస్ కాలనీలో కాలనీ వారి సొంత నిధులు 32 లక్షల వ్యయంతో కూడిన నిధులతో డ్రైనేజీ పనులకు స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ తో కలిసి శంకుస్థాపన పనులు చేశారు. కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిన తరుణంలో సొంత నిధులతో వెనకాడకుండా డ్రైనేజీ పనులు చేపట్టామని కాలనీవాసులు పేర్కొన్నారు. కార్పొరేటర్ మాట్లాడుతూ డ్రైనేజీ పనులు పూర్తయిన వెంటనే అంతర్గత సీసీ రోడ్లకు పనులు చేపడతామని ఆయన కాలనీ వాసులకు అభయమిచ్చారు. తమ కాలనీని మోడరన్ కాలనీగా తీర్చిదిద్దుకోవాలని తపనతో ముందుకు వచ్చారని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, రాజిరెడ్డి, రమేష్, బాల్రెడ్డి చందు, శ్వేత, భాను, రజిని ,దివ్య, స్థానిక నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, లడ్డు, శ్రీశైలం యాదవ్, దిడ్ల స్వామి, నవీన్, వెంకటేష్, కొండల్ రెడ్డి ,చంద్రశేఖర్ (కెసిఆర్) ,వివి రావు, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా స్వామ్యానికి పునాది ఓటు : తహసీల్దార్ రాంబాబు



**కొడంగల్, జనవరి 23 (నినాదం) :** ప్రజాస్వామ్యం లో ఓటు పునాది రాయి వంటిదని తహసీల్దార్ రాంబాబు అన్నారు.శుక్రవారం జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న స్థానిక తహసీల్దార్ రాంబాబు మాట్లాడుతూ, కళాశాలలో విద్యార్థులకు ఓటు యొక్క ఆవశ్యకతను వివరించారు.18 సంవత్సరాలు నిండిన విద్యార్థులు ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు.ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా తమకు నచ్చిన వ్యక్తికీ ఓటు వేసే హక్కు భారత రాజ్యాంగం కల్పించిందన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు ను అమ్ముడుపోకుండా వేసుకోవాలని,.ప్రజాస్వామ్య పరిరక్షణ కు విలువలు తో కూడిన నాయకులను ఎన్నుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క భారతీయుడిగా మన విధి అని ఓటు విలువను తెలియజేశారు. అదే విధంగా కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ రఫియా ఖానాము ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలియజేశారు.విద్యార్థులు కళాశాల సిబ్బంది ఓటుహక్కు ప్రతిజ్ఞ చేశారు.ఈకార్యక్రమంలో కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ రఫియాఖానం , ఎన్ ఎస్ ఎస్ యూనిట్ శ్రీ ,శ్రీశ్రీ కోఆర్డినేటర్ లు డా. శ్రీనివాస్, డా.సోమ్లు,నారాయణ,అధ్యాపక బృందం,అధ్యకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి



**అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి**

**రంగారెడ్డి బ్యూరో, జనవరి 23 (నినాదం) :** ప్రతి ఒక్కరు బాధ్యతగా ప్రతి ఎన్నికల్లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ కె.చంద్రా రెడ్డి అన్నారు. 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కె.చంద్రా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మన భారత దేశం ప్రపంచంలో అతి పెద్దదైన ప్రజాస్వామ్య దేశమని, ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైన ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు గుర్తించాలని, ఓటు హక్కు విలువ మనతోపాటు, తోటి వారికి తెలియజేయలన్నారు. ఓటును తాత్కాలిక ప్రలోభాలకు లొంగకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మన భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికల్లో మనమందరం బాధ్యతగా పాల్గొని ఓటుహక్కు వినియోగించుకోవాలన్నారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ 'భారత దేశ పౌరులమైన మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత నిష్పక్షపాత ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామని మతం, జాతి, కులం వర్గం భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు చేస్తామని' వివిధ శాఖల అధికారులు, సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, జిల్లా గ్రామీణాభివృద్ధి పిడి మరియు స్వీప్ నోడల్ అధికారి శ్రీలత, అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## నందానగర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా వసంత పంచమి వేడుకలు







**కుత్బుల్లాపూర్, జనవరి 23 (నినాదం) :** వసంత పంచమి ఉత్సవాల సందర్భంగా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నందా నగర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో పాఠశాల యాజమాన్యం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి, నూతనంగా పాఠశాలలో చేరే విద్యార్థులతో అక్షరాభ్యాసం చేయించారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ తీగల శ్రీశాంత్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## నాచారంలో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి



**కాప్రా, జనవరి 23 ( నినాదం ) :** నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా నాచారం సర్కిల్ నాచారం డివిజన్ ప్రాంతంలోని భవానినగర్ చౌరస్తా వద్ద సీనియర్ టీడీపీ నాయకులు ఎల్లగౌని పాండురంగం, మేడ్చల్ అర్బన్ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి, యువ నాయకుడు అభిషేక్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ ల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నేతాజీకి ఘన నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ పాల్గొని నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ ఆశయాలు, దేశభక్తి, త్యాగస్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని, వారి అడుగుజాడల్లో నడుస్తూ దేశసేవకు అంకితమవ్వాలి అని పిలుపునిచ్చారు. బీజేపీ డివిజన్ అధ్యక్షులు నవీన్ కుమార్, మల్కా ప్రకాష్, బేక్కరి రవీందర్ రెడ్డి, కాటిపల్లి రవీందర్ రెడ్డి, పోతగాని గోపాల్ గౌడ్, ఉదయ్ కిరణ్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, ఆనంద్ కుమార్, కంచర్లల మధు సూదన్ రెడ్డి, చంచారం కృష్ణా రెడ్డి, హరినాథ్ రెడ్డి, వెంకట్ నాయక్, యోగేశ్వర్ రెడ్డి, దయ గౌడ్, నవీన్ గౌడ్, సాయి గౌడ్, నర్సింగ్, కిరణ్, కిషోర్, వెంకటేష్, బాలరాజు, శేఖర్, కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ ఘన నివాళులు



**అల్వాల్, జనవరి 23 (నినాదం) :** అల్వాల్ పరిధి లోని భారతీ నగర్ కాలనీకి చెందిన పృథ్వీ రాజ్ ( 72) ఆకస్మిక మరణం చెందాడు. ఆ విష యం తెలుసుకున్న కార్పొరేటర్ రాజ్ జితేం ద్రనాథ్. మచ్చ బొల్లారం డివిజన్ కాంగ్రెస్ సీని యర్ నాయకులు బెబ్బులి సురేందర్ రెడ్డి. ఆయన భౌతిక దేహానికి ఘన నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు

## రైతుల సంక్షేమాభివృద్ధికి ప్రభుత్వం కృషి

**చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య**

**వికారాబాద్, జనవరి 23(నినాదం):** రైతు సంక్షేమాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. జిల్లా పరిధిలోని నవాబుపేట మండల కేంద్రంలో శుక్రవారం ఆయన రైతులకు రాయితీ తో కూడిన వ్యవసాయ పనిముట్లు, కల్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ చెక్కుల పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతును గౌరవించడం వారికి సహకారం అందించడం ప్రభుత్వం కనీస ధర్మమని అన్నారు. వ్యవసాయ రంగంలో ప్రస్తుతం టెక్నాలజీకి సంబంధించిన యంత్రాలను ఉపయోగించి రైతులు వ్యవసాయం చేయడం జరుగుతుందని చెప్పారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయంలో మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన రూ 36,04,176 లక్షల విలువ చేసే 36 కళ్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్, చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బుచ్చయ్య, ఎంపీ డివో అనురాధ, ఏ వో జ్యోతి, ఏ ఎం సీ చైర్మన్ గీతాసింగ్, సీనియర్ నాయకులు రాంరెడ్డి, మల్ రెడ్డి, నాగిరెడ్డి, ఏ ఎం సీ డైరెకర్లు, ఎంపీ మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.



### ఆర్కే పురం ఫ్లైఓవర్ రి అలైన్మెంట్ అంశంపై సమీక్ష సమావేశం



**అల్వాల్, జనవరి 23 (నినాదం) :** మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి జీహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఆర్‌కే పురం ఫ్లైఓవర్ రీఅలైన్‌మెంట్ అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ఆర్?కే పురం ఫ్లైఓవర్‌ను రీ అలైన్‌మెంట్ చేయడం వల్ల పరిసర ప్రాంతాలైన పల్లవి విల్లా అపార్ట్‌మెంట్ వాసులు, స్థానిక దుకాణదారులు, అలాగే ఆర్మీ డిఫెన్స్ ల్యాండ్?లో నివసిస్తున్న పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని వివరించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్ సమస్యలు తగ్గేలా ఫ్లైఓవర్ రీఅలైన్‌మెంట్ చేపట్టాలని కోరుతూ సంబంధిత అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు.దీనిపై స్పందించిన జీహెచ్‌ఎంసి ప్రాజెక్టు అధికారులు, సమస్యను సానుకూలంగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసి ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ భాస్కర్ రెడ్డి, సూపరింటెండింగ్ ఇంజనీర్ రోహిణి, డిప్యూటీ ఇంజనీర్ రేణుక, అసిస్టెంట్ ఇంజనీర్?లు వెంకట్ రెడ్డి, సుజిత్, అలాగే కాలనీ వాసులు బి.టి. శ్రీనివాస్, సంపత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### ఆర్థిక ఇబ్బందులతో పెయింటర్ ఆత్మహత్య

**జవహర్ నగర్, జనవరి 23 (నినాదం):** పని దొరకడం లేదని ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపం చెందిన పెయింటర్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన యాప్రాల్ పరిధిలోని వాంబే క్వార్టర్స్ లో చోటుచేసుకుంది. అక్షయ్( 23) తల్లిదండ్రులతో కలిసి నివసిస్తున్నాడు. అక్షయ్ పెయింటర్ గా పనిచేస్తూ జీవనం సాగించేవాడు. ఇటీవల పని దొరకకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాడు. ఈ మేరకు తల్లిదండ్రులుబంధువుల ఇంటికి వెళ్లారు. ఈ క్రమంలో మనస్థాపం చెందిన అక్షయ్ టెర్రస్ పైన ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ మేరకు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## భాగ్యరధి డిగ్రీ కళాశాలలో డిసిప్లేన్, డిసిషన్, డ్రగ్ ఫ్రీ ఫ్యూచర్‌పై అవగాహన

**విద్యార్థులకు అవగాహన కల్పించిన లక్ష్మీప్రసన్న**

**కుత్బుల్లాపూర్, జనవరి 23 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ భాగ్యరధి డిగ్రీ కళాశాలలో "డిసిప్లిన్, డిసిషన్, డ్రగ్--ఫ్రీ ఫ్యూచర్" అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్?గా యూనివర్సిటీ లెవెల్, గెస్ట్ ఫాకల్టీగా పని చేస్తున్న ప్రసన్న లక్ష్మీ పాల్గొని విద్యార్థులకు విలువైన సందేశాలు అందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సమాజంలో పెరుగుతున్న దుర్వ్యసన సంస్కృతి, అసాంఘిక కార్యకలాపాలను ఎదుర్కొనే బాధ్యత యువతపై ఉన్నదని స్పష్టం చేశారు. మన దేశానికి ఉన్న అత్యంత శక్తివంతమైన ఆయుధం( అత్యంత విలువైన వనరు) నేటి యువతేనని, వారు సరైన మార్గంలో నడిస్తే దేశ భవిష్యత్తు సురక్షితంగా ఉంటుందని పేర్కొన్నారు. శాంతితో పాటు క్రమశిక్షణను అలవాటు చేసుకోవడం ద్వారానే ప్రతి వ్యక్తి ఉన్నత స్థాయికి చేరుకోగలడని, అదే విజయానికి తొలి మెట్టు అని వివరించారు.



ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ రాజ్, కళాశాల డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్టు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

**కొలను హనుమంత రెడ్డి**



**కుత్బుల్లాపూర్, జనవరి 23 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం టి యు డబ్ల్యూ జే ( హెచ్-143) నూతన కమిటీ ఎన్నికైన సందర్భంగా, శుక్రవారం నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకరణ మహోత్సవ కార్యక్రమం సూరారం లోని తులిప్స్ హోటల్ లో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి నూతనంగా ఎన్నికైన సింగిరెడ్డి కృష్ణారెడ్డి (గౌరవాధ్యక్షులు), ఎమ్ సుగ్రీవుడు (అధ్యక్షులు) మాధవరెడ్డి (ప్రధాన కార్యదర్శి) ఎర్రోళ్ల బాబు (కోశాధికారి) కమిటీ సభ్యులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని, అలాగే యూనియన్ భవిష్యత్ కార్యాచరణ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే ( హెచ్-143) యూనియన్ నాయకులు, జర్నలిస్టులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నిబంధనలు పాటిద్దాం.. సురక్షితంగా గమ్యం చేరుదాం

**జిల్లా ఎస్పీ తాండూర్ ఎమ్మెల్యే**

**వికారాబాద్, జనవరి 23(నినాదం):** రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా అలైవ్ అరైవ్ కార్యక్రమాన్ని శుక్రవారం తాండూర్ తో పాటు జిల్లాలోని ఆయా మండలలాల్లో నిరకహించారు. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐపిఎస్, తాండూర్ ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా ఇంద్ర చౌక్, శివాజీ చౌక్, బాలాజీ నగర్ మీదుగా భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని రోడ్డు నిబంధనలపై నినాదాలు చేశారు. అనంతరం స్థానిక ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సదస్సులో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు కేవలం ఒక వ్యక్తి ప్రాణాన్ని తీయడమే కాకుండా, ఆ కుటుంబం మొత్తాన్ని రోడ్డున పడేస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కుటుంబ పెద్దను కోల్పోయిన ఇళ్లు ఆర్థికంగా, సామాజికంగా చితికిపోతాయని గుర్తు చేశారు. జిల్లా పోలీస్ శాఖ తరపున 2026 సంవత్సరంలో రోడ్డు ప్రమాదాలను కనిష్ట స్థాయికి తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, ఈ లక్ష్య సాధనలో ప్రజల సహకారం ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ క్షేమంగా ఇంటికి చేరుకోవడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని ఎస్పీ వివరించారు. తాండూర్ ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి మాట్లాడుతూ వాహనదారులు అతివేగాన్ని నియంత్రించుకోవాలని అన్నారు. వేగం కంటే ప్రాణం మిన్న అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని కోరారు. ముఖ్యంగా యువత హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం వంటి ప్రాథమిక నియమాలను విస్మరించకూడదని సూచించారు. రోడ్డు భద్రత నియమాలను పాటించడం అనేది భయం వల్ల కాకుండా, బాధ్యతగా భావించాలని ఆయన పిలుపునిచ్చారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడపడం వంటివి ప్రాణాంతకమని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాండూర్ డిఎస్‌పి ఎన్.యాదయ్య, టౌన్ ఇన్స్పెక్టర్ సంతోష్, కరణ్ కోట్ సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, డాక్టర్స్ అసోసియేషన్ నుండి డాక్టర్ ప్రసాద్,నాయకులు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ముత్యాలమ్మ తల్లి దీవెనలతో.. ప్రజలందరూ చల్లంగా ఉండాలి

**జవహర్ నగర్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్**

జవహర్ నగర్, జనవరి 23 (నినాదం): ముత్యాలమ్మ తల్లి దీవెనలతో జవహర్ నగర్ పరిధిలో ఉన్నటువంటి ప్రజలందరూ సల్లంగా ఉండాలని కోరుకున్నట్లు జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని జవహర్ నగర్ ముత్తుస్వామి కాలనీలోని శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాల స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ అమ్మలగన్న అమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ ఆ ముత్యాలమ్మ తల్లి ఆ తల్లి దీవెనలు జవహర్ నగర్ ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ముత్తుస్వామి కాలనీలో నెలకొని ఉన్న ముత్యాలమ్మ తల్లి దేవాలయం మహిమగల కోవెల అని కోరుకున్న కోరికలను తీర్చే కొంగు బంగారమని జవహర్ నగర్లో ప్రసిద్ధి కెక్కిన దేవాలయాల్లో ముత్యాలమ్మ దేవాలయం మహిమగల దేవాలయంగా ప్రసిద్ధిగాంచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మాట్ల వినయ్ కుమార్, నాయకులు రమేష్ చారి, తిరుపతి, అజయ్ కుమార్, జంగిటి శ్రీనివాస్, సాయి ,కిషోర్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## వికారాబాద్ మెతుకు ఆనంద్‌కు లీగల్ నోటీసు

**వికారాబాద్, జనవరి 23(నినాదం):** తనపై నిరాధార ఆరోపణలు చేసి వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించిన వికారాబాద్ మాజీ శాసనసభ్యులు బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ కు తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులుగడ్డం ప్రసాద్ కుమార్ లీగల్ నోటిస్ పంపించారు. తనను మానసికంగా క్షోభ పెట్టినందుకు పది కోట్ల రూపాయల నష్టపరిహారం చెల్లించడంతో పాటుగా వారం రోజుల్లో బహిరంగంగా క్షమాపణలు చెప్పాలి, లేనిపక్షం లో చట్టం ప్రకారం న్యాయస్థానాల ద్వారా తగు చర్యలు తప్పవని తన లాయర్ ద్వారా నోటీసులు పంపించారు. మెతుకు ఆనంద్ జనవరి జనవరి 14,19, తేదీలలో మీడియా సమావేశాలలో నిర్లక్ష్యంగా మాట్లాడుతూ తనపై నిరాధార, తప్పుడు, అసత్య, అభూత కల్పనలు, కట్టు కథలతో కూడిన అవినీతి ఆరోపణలతో పాటుగా తన వ్యక్తిగత జీవితానికి, గౌరవానికి భంగం కలిగించే విదంగా వ్యాఖ్యలు చేశారని లీగల్ నోటిసులో పేర్కొన్నారు. జనవరి 19న మీడియా సమావేశంలో ఆనంద్ మాట్లాడుతూ శాసన వ్యవస్థ లో అత్యున్నతమైన శాసన సభాపతి పదవిని అవమానించే విదంగా శాసనసభ్యుల అనర్హత అంశంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వందల కోట్లు లంచంగా తీసుకున్నారని మెతుకు ఆనంద్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఇది రాజ్యాంగ బద్దమైన పదవిని అవమానించడమేనని వివరించారు. అదేవిధంగా వికారాబాద్ పురపాలక సంఘాన్ని తనకు అనుకూలంగా మార్చుకున్నారనే కట్టు కథలు అల్లారని జనవరి 14 న మీడియా సమావేశంలో మాట్లాడుతూ తనను బుల్లెట్ రాజు అంటూ అవహేళనగా మాట్లాడి వ్యక్తిగతంగా మనసును గాయపరిచారు. అదేవిధంగా ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్టర్ల నుండి లంచాలు వసూలు చేస్తున్నానని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యంలో, రాజకీయ వ్యవస్థలో ఇతరులపై విమర్శలు చేసే స్వేచ్ఛ, స్వాతంత్ర్యం రాజ్యాంగం కల్పించింది. కానీ నిరాధార ఆరోపణలు చేయడం మాత్రం అత్యున్నత పదవులను అవమా నించడం, వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీయడానికి చేసే ప్రయత్నం అవుతుందని. ఇలాంటి చర్యలను సమాజంతో పాటుగా, న్యాయస్థానాలు కూడా సమర్ధించవని తెలిపారు. భారతీయ న్యాయ సంహిత 2023 లోని సెక్షన్ 499, 500 ల ప్రకారం దురుద్దేశ ఆరోపణలు చేసినవారు శిక్షార్హులు. అట్టడుగు స్థాయి నుంచి వచ్చి శాసన వ్యవస్థలో అత్యున్నతమైన శాసన సభాపతి హోదాలో ఉంటూ, నిత్యం ప్రజా సమస్యల పరిష్కారంతో పాటుగా, వికారాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులను మంజూరు చేయిస్తున్న గడ్డం ప్రసాద్ కుమార్ పై ఇలాంటి అసత్యమైన ఆరోపణలు చేయడం వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించడమేనని పేర్కొన్నారు. అసత్య ఆరోపణలతో నా మనసును క్షోభ పెట్టినందుకు మెతుకు ఆనంద్ గపది కోట్ల రూపాయల నష్టపరిహారాన్ని చెల్లించడంతో పాటుగా ఏడు రోజులలో తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని మీడియా ద్వారా బహిరంగంగా క్షమాపణలు తెలపాలని లేకపోతే న్యాయస్థానాల ద్వారా తగు చర్యలు తీసుకుంటామని న్యాయవాదుల ద్వారా పోస్ట్ లో లీగల్ నోటీసులను పంపించారు.



### నవీన ఆదర్శ పాఠశాలలో వసంత పంచమి, సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**సుభాష్ చంద్రబోస్ వేషధారణలో విద్యార్థులు**





**కొడంగల్, జనవరి 23(నినాదం) :** నవీన ఆదర్శ పాఠశాలలో వసంత పంచమి, సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.వసంత పంచమి సందర్భంగా నూతనంగా ప్రవేశాలు పొందిన విద్యార్థులకు పురోహితుల చేత అక్షరాభ్యాసం నిర్వహించారు.సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజ్ మాట్లాడుతూ, సుభాష్ చంద్రబోస్ జీవితాన్ని, స్వాతంత్ర్య పోరాట పటిమను వివరించారు.చిన్నారులు సుభాష్ చంద్రబోస్ వేషధారణలో తోటి విద్యార్థులను అబ్బుర పరిచారు.ఈకార్యక్రమం లో పాఠశాల వ్యవస్థాపకుడు డి.వెంకటయ్య, వైస్ ప్రిన్సిపాల్ డి.సంతోష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## గురుకులాల్లో ప్రవేశాల దరఖాస్తుకు నేడే చివరి రోజు

**కె.నగేష్ ప్రిన్సిపాల్ (ఎంజెపి)**



**కొడంగల్, జనవరి 23 (నినాదం) :** తెలంగాణ గురుకుల విద్యాల యాల్లో 2026-27 సంవత్సరానికి, 5,6,7,8,9 తరగతుల్లో ప్రవేశం పొందేందుకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి నేడు చివరి అవకాశం అని కొడంగల్ ఎంజెపి పాఠశాల ప్రిన్సిపాల్ కె.నాగేష్ ఓ ప్రకటనలో తెలిపారు.ఇదివరకే దరఖాస్తు చేసుకున్న వారు దరఖాస్తు లో ఏమైనా మార్పులు చేర్పులు చేసుకోవడానికి, ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోలేని వారు దరఖాస్తు చేసుకోవడానికి ఈరోజు తో గడువు ముగుస్తుంది అన్నారు.కాగా ప్రవేశాల కోసం గడువు ఈనెల 21 వ తేదీ వరకే ఉండగా రాష్ట్ర ప్రభుత్వం 21 నుంచి 25 వ తేదీ వరకు పొడిగించారనీ, పొడిగించిన గడువు కూడా ఈరోజు తో ముగుస్తుందని, ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోలేని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## దాతృత్వాన్ని చాటుకున్న సర్పంచ్ నా రెడ్డి కవిత సుదర్శన్ రెడ్డి

**గ్రామ అభివృద్ధితోపాటుగా పేదలను ఆదుకుంటూ నిత్యం ప్రజల్లో సర్పంచ్**



**డోర్నకల్/మరిపెడ జనవరి 23(నినాదం):** విద్యార్థులకు చదువు తోపాటు సంస్కారం, క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని సర్పంచ్ నా రెడ్డి కవిత సుదర్శన్ రెడ్డి అన్నారు.మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గాలివారిగూడెం గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో చదువుతున్న 35 మంది విద్యార్థులకు తన సొంత నిధులు 12 వేల రూపాయలతో వైట్ డ్రస్సులు,వైట్ షూస్ లు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ బడుల కన్నా ప్రభుత్వ పాఠశాలలో నేడు విద్యాబోధన ఎంతో నాణ్యతగా అందుతుందని పేర్కొన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడిలో చదివించే విధం గా ఆలోచన చేయాలని కోరారు. కార్పొరేట్ స్థాయి పాఠ శాలల కన్నా ప్రభుత్వ బడు లు తక్కువేమి కాదని నిరూపించాలని సూచించారు.విద్యార్థులు ఇష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని సూచించారు.ప్రభుత్వ బడుల బలోపేతంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా ప్రభుత్వ ఉపాధ్యాయులకు సహకరించాలని సర్పంచ్ నా రెడ్డి కవిత సుదర్శన్ రెడ్డి తెలిపారు.విద్యార్థుల కోసం తన వంతు సహాయ సహకారాలు అందించానని,పాఠశాల అభివృద్ధికి మరింత కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థులకు సర్పంచ్ తన సొంత నిధులతో వైట్ డ్రెస్, వైట్ షూస్ అందజేసినందుకు వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు నారెడ్డి శేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ బల్లెం ఎల్లయ్య, వార్డ్ సభ్యులు ఏడెల్లి వెంకన్న,గ్రామ పెద్దలు చరమళ్ళ వెంకన్న, శవగాని ఉపేందర్, హెడ్ మాస్టర్ ఆర్.వెంకన్న మరియు స్కూల్ టీచర్స్ పాల్గొనడం జరిగింది...

## అక్రమ విద్యుత్ కనెక్షన్ తో వ్యక్తి మృతి

**నిందితుడికి మూడున్నర ఏండ్ల కారాగార శిక్ష**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** తన పొలం చుట్టూ బైండింగ్ వైర్ ద్వారా అక్రమంగా విద్యుత్ కనెక్షన్ ఇచ్చి, ఒక వ్యక్తి మృతికి కారణమైన నిందితుడికి భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీహెచ్. రమేష్ బాబు మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1లక్షా పదివేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. వివరాల్లోకి వెళ్తే.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలం, తాడిచెర్ల గ్రామానికి చెందిన అంగజాల దేవయ్య అనే వ్యక్తి తన పొలం రక్షణ కోసం పొలం చుట్టూ బైండింగ్ వైర్ ఏర్పాటు చేసి అక్రమంగా విద్యుత్ కనెక్షన్ ఇచ్చాడు. ఈ క్రమంలో 2017 అక్టోబర్ 29 న అదే గ్రామానికి చెందిన బుర్ల సదయ్య అనే వ్యక్తి కాలుకు విద్యుత్ వైర్ తగలడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు.ఈ ఘటనపై మృతుడు సదయ్య భార్య బుర్ల పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి కొయ్యూరు పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ బి. స్వామి కేసు నమోదు చేశారు. అనం తరం అప్పటి కాటారం సీఐ చి. శంకర్ రెడ్డి నిందితుడిని అరెస్టు చేసి, సమగ్రమైన దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. విచారణ సమయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎదులాపురం శ్రీనివాస్ సమర్థవంతమైన వాదనలు వినిపించగా, ప్రస్తుత కాటారం సీఐ నాగార్జునరావు, ప్రస్తుత కాటారం ఎస్సై నరేష్ పర్యవేక్షణలో కోర్టు లైజన్ ఆఫీసర్ జి. వెంకన్న సీడీవో కె. రమేష్ లు సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. వాదనలు విన్న ప్రధాన న్యాయమూర్తి నిందితుడికి మూడున్నర ఏండ్ల కారాగార శిక్షతో పాటు లక్షా పదివేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. ఈ కేసులో సమర్థవంతంగా పని చేసిన అధికారులను జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిసెట్టి సంకీర్త్ అభినందించారు.

## సామూహిక అక్షరాభ్యాసం



**మిర్యాలగూడ జనవరి 23( నినాదం) :** దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోని వేములపల్లి మండలం కేంద్రం అంగన్వాడి కేంద్రం 2లో శుక్రవారం సిడిపిఓ ఆదేశానుసారం వసంత పంచమి సందర్భంగా పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో సిడిపిఓ ఎస్.చంద్రకళ, సర్పంచి పుట్టల సందీప్ కుమార్ మాట్లాడుతూ పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని పిల్లలకు ఆటపాటల ద్వారా అక్షరాలు, కథలు, పాటలు, నేర్పిస్తారని నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ పాఠాలు చెబుతారని తల్లులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిడిపిఓ చంద్రకళ, సర్పంచ్ పుట్టల సందీప్ కుమార్, ఉప సర్పంచ్ గుండెబోయిన మల్లయ్య, వార్డు మెంబర్ మాతంగి సుధీర్, మల్లికంటి నవీన రమేష్ గారు, గ్రామస్తులు పుట్టల పౌలు ,దైదరాజు, పగడాల చందు, మాతంగి విజయ్ కుమార్, దైద జాన్సన్, సూపర్వైజర్ పరిమి రజిని, అంగన్వాడీ టీచర్స్ జయమ్మ, రజిత, శశికళ ఆయా రమాదేవి, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు. దామచర్ల ప్రాజెక్టు పరిధిలోగల మాడుగులపల్లి మండలంలో చిరుమర్తి అంగన్వాడి సెంటర్ లో వసంత పంచమి సందర్భంగా పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ జె.నాగమణి, సర్పంచ్ కూరెళ్ల నాగమణి వెంకటాచారి, ఉప సర్పంచ్ కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలను అంగన్వాడి కేంద్రానికి పంపించాలని పిల్లలకు ఆటపాటల ద్వారా అక్షరాలు, కథలు, పాటలు, నేర్పిస్తారని ఎల్కేజీ ,యూకేజీ, పాఠాలు చెబుతారని తల్లులకు అవగాహన కల్పించారు. ఉప సర్పంచ్ కరుణాకర్రెడ్డి 1,116 రూపాయలు విరాళంగా అంగన్వాడి సెంటర్ కు ఇచ్చారు, నక్క లావణ్య పిల్లలకు పలకలు ఇచ్చారు కార్యక్రమంలో సూపర్వైజర్ నాగమణి, సర్పంచ్ కూరెళ్ళ నాగమణి, ఉప సర్పంచ్ నాతాల కరుణాకర్ రెడ్డి, వార్డ్ మెంబర్స్ సత్యనారాయణ, శివాని ,శ్రీకాంత్, లావణ్య, ఎస్కె శైరానా బేగం, కొండ ఎల్లమ్మ, నామ జానకమ్మ, అంగన్వాడి టీచర్స్ జ్యోతి, రుద్రమ్మ, వెంకటమ్మ, ఆయాలు ప్రేమలత, నిర్మల,ఆశలు, కోటమ్మ, సరిత, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## బీసీలను అణిచివేస్తున్న ప్రభుత్వం : తిరుమలగిరి అశోక్



**మిర్యాలగూడ జనవరి 23(నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు ప్రతి రంగంలో అణచివేస్తున్న ప్రభుత్వంపై బీసీలు తిరగబడాలి అని మిర్యాలగూడలో బిసి యువజన సంఘం సమావేశంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు కల్లబొల్లి మాటలు చెప్పి అధికారం దక్కించుకున్న తర్వాత బీసీలను ప్రతి రంగంలో అణచివేస్తున్న ప్రభుత్వంపై బీసీ లందరూ పార్టీలకతీతంగా తిరగబడి పోరాటం చేయాలని ఆయన అన్నారు బీసీల అనుచివేత ధోరణి అవలంబిస్తున్నారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో.. జక్క నాగేశ్వరరావు, కొర్రపిడుత సురేష్, రమేష్, ఉపేందర్, వెంకటేష్, వినోద్, కుమార్, ఆదిత్య, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ప్రజలంతా సమానమే

## పార్టీలకతీతంగా పని చేద్దాం - సర్పంచుల శిక్షణ ముగింపులో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, జనవరి 23 (నినాదం)** గ్రామాల్లోని ప్రజలందరూ మనకు సమానమేనని, పార్టీలకతీతంగా పనిచేసి గ్రామాలలో సర్వోతో ముఖాభివృద్ధి సాధించాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. గత ఐదు రోజులుగా వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ఖిల్లా ఘణపురం, పెద్దమందడి, కొత్తకోట, మదనాపురం, అమరచింత, ఆత్మకూర్, గోపాల్ పేట మండలాలకు సంబంధించిన 133 మంది సర్పంచులకు వనపర్తి శివారులోని యూత్ ట్రైనింగ్ సెంటర్లో కొనసాగుతున్న శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశానికి శుక్రవారం ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. శిక్షణ తరగతులకు వచ్చిన సర్పంచులందరికీ ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. గ్రామాల్లో నెలకొనే పరిసరాల పరిశుభ్రత, తాగునీటి సమస్య, వీధి దీపాల ఏర్పాట్లు, మురికి కాలువల ఏర్పాటు, పరిశుభ్రత, కరెంటు ట్రాన్స్ఫార్మర్లు తదితర సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని ఆయన సూచించారు.గ్రామాల్లో చేపట్టే ప్రతి పనిలో వార్డు సభ్యులను భాగస్వాములు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామ సభల్లో సంబంధిత అధికారులందరిని హాజరయ్యాలా చూడాలని ఎమ్మెల్యే కోరారు. గ్రామ వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామస్థాయిలోని ఆరోగ్య కేంద్రాల్లో అన్ని మందులు నిల్వ ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత సర్పంచులదేనని ఆయన పేర్కొన్నారు. రైతులకు సంబంధించి భీమాకు కావలసిన వివరాలను ప్రతి ఒక్కరికి పొందుపరచాలని, వ్యక్తికి ఏదైనా జరిగినప్పుడు మాత్రమే మనం హడావిడిగా అన్ని పత్రాలను జమ చేసేందుకు ఇబ్బంది పడకుండా ముందుగానే భీమాకు సంబంధించిన వివరాలన్నింటిని సంబంధిత శాఖ అధికారులతో పొందుపరిచేలా చూడాలన్నారు. భూ వివరాలకు సంబంధించి ఏదైనా మార్పిడి జరిగినప్పుడు వెంటనే వారి వివరాలను అప్డేట్ చేసేలా చూడాలన్నారు. లేదంటే రైతు భరోసా లాంటి పథకాలలో ఇబ్బందులు పడతారని ఆయన పేర్కొన్నారు.గ్రామాలలో మహిళా సమైక్య భవనాల నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు స్థల సేకరణ చేయాలని, అందుకు సంబంధించి ఎమ్మెల్యేగా నేను భవనాలను మంజూరు చేయిస్తానన్నారు. సర్పంచులకు గౌరవ వేతనం పెంపు విషయంలోనూ, సర్పంచు పదవీకాలం ముగిసిన తర్వాత వారికి పింఛన్ ఏర్పాటు చేయించేందుకు సైతం ఉన్న మీ అభ్యర్థనను తాను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానన్నారు. గ్రామస్థాయిలో కావలికార్ వ్యవస్థను సైతం పటిష్ట పరుస్తామని ఎమ్మెల్యే చెప్పారు.ఒక్కసారి సర్పంచులుగా గెలుపొందిన మీరు చేసే సేవ జీవితంలో ప్రతి ఒక్కరు అభినందించేలా ఉండాలని, ఎప్పటికీ గుర్తుండిపోయేలా ఉండా లని ఆయన పేర్కొన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో కేంద్ర ప్రభుత్వం అనవసరపు ప్రతిపాదన చేస్తుందని, 60% రాష్ట్ర ప్రభుత్వం, 40% కేంద్ర ప్రభుత్వం పథకంలో భాగస్వాములు అయ్యేవిధంగా ఉండాలని ప్రతిపాదించిన ప్రతిపాదనన సరైంది కాదని, ఇందుకు సంబంధించి రేపు జరగబోయే గ్రామసభల్లో ప్రతి ఒక్కరు పాత పద్ధతిలోనే జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని కోరుతూ తీర్మానాలు చేయాలని కోరారు. ఆ తీర్మానాలను తమకు వ్యక్తిగతంగా అందజేస్తే వాటిని ఢిల్లీ వరకు తీసుకుపోయి పాత పద్ధతిలోనే పథకాన్ని కొనసాగించేలా చూడవచ్చునని ఎమ్మెల్యే చెప్పారు. మొదటి విడతగా చేపట్టిన ఈ శిక్షణ కార్యక్రమంలో మొత్తం 133 గ్రామపంచాయతీల సర్పంచులు పాల్గొన్నారు. రెండో విడుత చేపట్టే శిక్షణ శిబిరంలో మిగతా గ్రామాల సర్పంచులు శిక్షణ పొందనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం శిక్షణ పొందిన సర్పంచులందరికీ ఎమ్మెల్యే ధ్రువపత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, స్థానిక సంస్థల కలెక్టర్ యాదయ్య, డిఎల్పీఓ రఘునాథ్ రెడ్డి, డిపిఓ చక్రవర్తి, రాజు, ఆయా మండలాల ఎంపీడీవోలు, గ్రామ సర్పంచులు పాల్గొన్నారు



## యువతి యువకులు గృహిణులు ఎంఎస్ఎంఈ రుణాలతో అభివృద్ధి చెందాలి



**నపర్తి ప్రతినిధి, జనవరి 23 (నినాదం):** విద్యావంతులైన యువతి, యువకులు, గృహీణులు ఎంఎస్ఎంఈ రుణాలు పొంది అభివృద్ధిలోకి రావాలని హెడ్ ఆఫ్ ది గ్లోబల్ ప్రొడక్ట్ మేనేజర్ మాధుర్య కోరారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని వనిత జ్యోతి మహిళా సంఘం కార్యాలయంలో వనిత జ్యోతి మహిళా సంఘం చీఫ్ ఫంక్షనరీ డాక్టర్ ఏకే కమర్ రహమాన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో న్యూఢిల్లీ బ్రిడ్జి పాలసీ రీసెర్చ్ అసిస్టెంట్ నిషత్, వికసిత భారత్ ట్రస్ట్ చైర్మన్ కోళ్ల వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో విద్యావంతులైన యువతి, యువకులు, గృహిణిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాధుర్య మాట్లాడుతూ టైడ్ బిజినెస్ యాప్ అనేది ముఖ్యంగా చిన్న వ్యాపారస్తులు, ఫ్రీ ల్యాన్సర్లు, స్టార్టప్ ల కోసం రూపొందించిన ఒక ఫైనాన్షియల్ ప్లాట్ ఫారం అని, ఇది వ్యాపార, ఆర్థిక లావాదేవీలను సులభతరం చేయడానికి సహాయపడుతుందని చెప్పారు. ఇది ఒక సాంప్రదాయ బ్యాంకు కాదని, బ్యాంకింగ్ సేవలను అందించే ఒక డిజిటల్ ప్లాట్ ఫారం అని చెప్పారు. భారతదేశంలో ఇది ట్రాన్స్ కార్పొరేషన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ భాగస్వామ్యంతో సేవలను అందిస్తుందని, వ్యాపార ఖర్చులను ట్రాక్ చేయడం, ఇన్వాయిస్ లు పంపడం వంటి పనులను సులభం చేస్తుందన్నారు. ప్రధాన ఫీచర్లు ఎటువంటి కనీస బ్యాలెన్స్ నిర్వహించవలసిన అవసరం లేదని, మీరు ఖాతా తెరిచిన తర్వాత మీకు ఒక రూపి బిజినెస్ ప్రీపెయిడ్ కార్డు లభిస్తుందని తెలిపారు. ఖాతా తెరిచేందుకు 18 ఏళ్లు పైబడి ఉండాలని, ఆధార్ కార్డు మొబైల్ నంబర్ తో లింక్ అయి ఉండాలని, పాన్ కార్డు ఉండాలని చెప్పారు. సాధారణంగా ఎటువంటి మంత్లి మెయింటెనెన్స్ చార్జీలు ఉండవని, రివార్డ్స్ ప్రోగ్రాం ద్వారా కొన్ని లావాదేవీల పై క్యాష్ బ్యాక్ పొందే అవకాశం ఉంటుందన్నారు. మీరు ఇందులో డబ్బు జమ చేసి మీ వ్యాపార అవసరాలకు వాడుకోవచ్చని మాధుర్య వివరించారు.ఈ కార్యక్రమంలో 40 మంది ఔత్సాహిక ఎన్ఎస్ఎల్ ద్వారా వ్యాపారాలు చేసుకునే వారు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో లేకుంటే పాలన వ్యర్థమే

- గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి
- సమస్యలను పరిష్కరించడంలో సర్పంచులే కీలక పాత్ర
- అధికారులతో సమన్వయంగా ముందుకు కొనసాగాలి
- జిల్లా పంచాయతీ అధికారి యాదగిరి



**కోదాడ,జనవరి22(నినాదం):** గ్రామ సర్పంచులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని సూర్యాపేట జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ) యాదగిరి అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని కె. ఆర్.ఆర్ కళాశాలలోపిలుపునిచ్చారు.ఈనెల 19 నుంచి 23 వరకు ఐదు రోజుల పాటు మొదటి విడతలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమం లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని.. చిలుకూరు, కోదాడ, నడిగూడెం,హుజూర్‌నగర్, అనంతగిరి, చింతలపాలెం, మేళ్లచెరువు మండలాల్లో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులకు నిర్వహించిన ఈ శిక్షణ ముగింపు . ఈ సందర్భంగా శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన సర్పంచులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామస్థాయి సమస్యలను వేగంగా గుర్తించి పరిష్కరించడంలో సర్పంచులు కీలక పాత్ర పోషించాలని తెలిపారు. విద్య, ఆరోగ్యం, పారిశుధ్యం, మౌలిక వసతులు వంటి అన్ని రంగాల్లో గ్రామాలను అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు సమన్వయంతో పనిచేాలన్నారు.శిక్షణలోనేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేసి గ్రామ పాలనను మరింత పటిష్టం చేయాలని సూచించారు. శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేసినసర్పంచులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట, కోదాడ డీఎల్పీఓలు నారాయణరెడ్డి, పార్థసారథి, ఆయా మండలాల ఎంపీడీవోలు, ఎంపీవోలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువత మెచ్చే లఘు చిత్రం ఆదిత్యం

- పూర్తిస్థాయి సందేశాత్మక చిత్రం - నటీనటులు వారి పాత్రలకు జీవం పోశారు.
- విద్యార్థుల ప్రతిభను తల్లిదండ్రులు గుర్తించాలి: సిటీ విద్యాసంస్థల చైర్మన్ ఆర్. ప్రకాష్ రెడ్డి
- సిటీ పాఠశాలలో ఆదిత్యం లఘు చిత్రం యూనిట్ సందడి






**సూర్యాపేట ప్రతినిధి జనవరి 23( నినాదం)** సూర్యాపేట పట్టణంలోని సిటీ టాలెంట్ పాఠశాలలో ఆదిత్యం లఘు చిత్ర యూనిట్ సందడి చేసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో సిటీ విద్యా సంస్థల చైర్మన్ ఆర్. ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలో ప్రతిభ దాగి ఉంటుందని తల్లిదండ్రులు వారి ప్రతిభను గుర్తించి అందుకు తగ్గట్టుగా ప్రోత్సహించాలని సూచించారు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురి కాకూడదని సమస్యను గుర్తించి పూర్తిస్థాయిలో ప్రిపేర్ కావడంతో అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని అన్నారు. ఆదిత్యం లఘు చిత్రం పూర్తి స్థాయిలో సందేశాత్మక చిత్రమని కొనియాడారు. తమ పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థి ఉదయ్ కిరణ్ ఎస్ వి పాటను రచించగా ఆ చిత్రానికి హైలైట్ గా నిలిచిందని అన్నారు. చిత్రం విడుదలకు ముందు 44 ప్రతిష్టాత్మక అవార్డులను సొంతం చేసుకోవడం హర్షనీయమని సినీ దర్శకులు రాకేష్ రెడ్డి సింగర్ ఝాన్సీ నటీనటులు ఇర్ఫాన్, సాయి, బాలమణి, రాజు, ప్రవీణ్ ,గంగాధర్, ఆరోహి, వారు నటించిన పాత్రలకు జీవం పోసారని కొనియాడారు. అనంతరం చిత్ర యూనిట్ ను ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో యువత ఎదుర్కొంటున్న అనేక సమస్యల పట్ల మరిన్ని చిత్రాలను నిర్మించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సావిత్రి వేణి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ జనార్ధన్, ప్రిన్సిపాల్, ఉపేందర్, మురళి, గోపీనాథ్, మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

## మహా సరస్వతి ఆలయంలో వసంత పంచమి వేడుకలు



**మహాదేవపూర్ జనవరి 23, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం లోని శ్రీ మహా సరస్వతి ఆలయంలో వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పూజారులు సరస్వతి ఆలయంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసాలు చేయించి పలుక బలుపమ్ అందజేశారు. చిన్నారులకు ఆశీర్వాదాలు అందజేశారు. అనంతరం సరస్వతి ఘాట్ వద్ద ఉన్న సరస్వతి అమ్మవారి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి మహేష్ తో పాటు గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# కోడై కూస్తున్న మద్యం

***వైన్స్ షాప్ నిర్వాహకులకు అండగా నిలుస్తున్న ఎక్సైజ్ పోలీస్ శాఖ అధికారులేనా? - మద్యాన్ని నేరుగా బెల్ట్ షాపులకే తరలింపు***



**డోర్నకల్/మరిపెడ జనవరి 23(నినాదం):** మరిపెడ మండలంలోని వైన్స్ షాప్ నిర్వాహకులు గ్రామీణ ప్రాంతాలలో కోడి కూయక ముందే బెల్ట్ షాపులకు మద్యాన్ని తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఒకరిని మించి మరొకరు పోటీ పడుతూ మద్యాన్ని ఆటోలలో తరలించి మూడు పూలు,ఆరు కాయలుగా వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకుంటున్నారు.ఇవేమీ మాకు పట్టనట్టుగా ఎక్సైజ్, పోలీస్ శాఖ అధికారులు వ్యవహరించడం పట్ల మరిపెడ మండల ప్రజలు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు.! నేరుగా ఎక్సైజ్ శాఖ అధికారులకు ఫోన్ చేసి, వాట్సాప్,సోషల్ మీడియా వేదికగా చెప్పిన చూసి చూడనట్లుగా,విని విననట్లుగా వ్యవహరించడం పట్ల పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి.వైన్స్ షాప్ నిర్వాహకులకు అధికారుల అండదండ మెండుగా ఉన్నాయనే అర్థం కాకనే అర్థమవుతుంది.గ్రామీణ ప్రాంతాలలో బెల్ట్ షాపులకు మద్యాన్ని విక్రయిస్తున్న వైన్స్ షాపులను గుర్తించి సీజ్ చేయాలని ప్రజలు, యువకులు కోరుకుంటున్నారు. ఇప్పటికైనా స్పందిస్తారా లేదా అని వేచి చూడాల్సిందే?

## స్థూపాన్ని కూల్చివేసిన వారిపై కేసు నమోదు చేయాలి



**మహాముత్తారం, జనవరి 23(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం యామన్ పల్లిలో 2023లో నిర్మాణం చేసిన తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని కూల్చివేసిన వారిపై కేసు నమోదు చేయాలని తెలంగాణ అసంఘటిత కార్మిక సంఘాల సమైక్య రాష్ట్ర కార్యదర్శి ఐత బాపు డిమాండ్ చేశారు. అమరవీరుల స్థూపాన్ని ఆర్ అండ్ బి అధికారులు, కాంట్రాక్టర్లు కూల్చివేశారని. వారిపై కేసు నమోదు చేయాలని ప్రజాసంఘ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అమరవీరుల స్తూపం నిర్మాణం చేసే వరకు విడతల వారి కార్యక్రమాన్ని చేపడతామని అన్ని కుల సంఘ నాయకులు రాజకీయ పార్టీ నాయ కులు జరగబోయే ఉద్యమంలో పాల్గొని సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీక కిరణ్ అజ్మీర పూల్ సింగ్ సింగ్ నాయక్, లింగమల్ల సదవలి రావు, రామగిరి రాజు, పుల్యాల సురేష్,కాసర్ల రాజ్ కుమార్, దుర్గేస్ పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డలకు వరప్రదాయిని కళ్యాణ లక్ష్మి పథకం

***ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి***



**నర్సంపేట జనవరి 23 (నినాదం) :** పేదింటి ఆడబిడ్డలకు వరప్రదాయిని కళ్యాణ లక్ష్మి పథకం అని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శుక్రవారం నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో సిటిజెన్ క్లబ్ లో నియోజకవర్గంలోని ఏడు మండలానికి సంబంధించిన 305 మంది లబ్ధిదారులకు రూ. 3 కోట్ల 5 లక్షల విలువైన కళ్యాణ లక్ష్మీ ,షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు.<పేద ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందజేస్తుందని తెలిపారు.కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా అర్హులు ఎటువంటి దళారులకు నమ్మవద్దని తెలిపారు.పెళ్లి చేసిన ఇంటికి ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వ నిర్ణయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,వైస్ చైర్మన్ హరిబాబు ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.



## మిర్యాలగూడ వాసి తూముల శ్రీలతకు డాక్టరేట్

**మిర్యాలగూడ, జనవరి 23(నినాదం) :** మిర్యాలగూడ పట్టణం రెడ్డి కాలనీ వాసులు విద్యుత్ శాఖ రిటైర్డ్ అకౌంట్ ఆఫీసర్ తూముల నారాయణ, సుగుణల కూతురు శ్రీలతకు ఉస్మానియా యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ విభాగంలో పిహెచ్డి డాక్టరేట్ పట్టా అందించారు. స్మార్ట్ సీడ్స్ సెలక్షన్, క్రాప్ ఈల్డ్ ప్రిడిక్షన్ అనే అంశం మీద కార్న్ షీడ్, మైజ్ షీడ్, ఇండియన్ ఈల్డ్ డేటా సెట్స్ ఆధారంగా మెషిన్ లెర్నింగ్ అండ్ డీప్ లెర్నింగ్ మోడల్స్ లో ఉస్మానియా ప్రొఫెసర్ డాక్టర్ పివి సుధా పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు. పరిశోధన వల్ల మన్నికైన సీడ్స్ ని ఆటోమేటిక్గా చేసుకొని తద్వారా రైతులు పంట దిగుబడిని పెంచుకోవడానికి రైతులకు, వ్యవసాయ నిపుణులకు ఉపయోగకరమైనదన్నారు. నారాయణగూడ రెడ్డి ఉమెన్స్ కాలేజీలో ఎంఎస్ఐఎస్ (పీజీ) కూకట్పల్లి జేఎన్టీయూ ఎంటెక్ పట్టా సాధించి, రెడ్డి ఉమెన్స్ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్గా విధులు నిర్వహించి ప్రస్తుతం షాద్నగర్ తెలంగాణ ట్రైబల్ రెసిడెన్షియల్ డిగ్రీ అండ్ పీజీ ఉమెన్స్ కాలేజీలో లెక్చరర్ గా ఉన్నారు. శ్రీలతను రాష్ట్ర విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మారం శ్రీనివాస్, ఎన్.దామోదర్, 327 యూనియన్ రాష్ట్ర మాజీ నాయకులు జి.ముత్తయ్య, ఎన్.రిషీర, విద్యుత్ డిఇ శ్రీనివాసచారి, ఎడిఇ కోడిరెక్క రవికుమార్, సబ్ ఇంజనీర్ సీతారామారావు, రిటైర్డ్ ఎఓ ఎన్.దయాకర్రెడ్డి, ఆకుల శ్రీనివాస్, బంధువులు అభినందించారు.

# ప్రజా స్వరానికి ప్రతీక నినాదం

## 2026 నినాదం క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**కొత్తగూడెం, జనవరి23(నినాదం):** ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, ప్రజా సమస్యలపై నిరంతర పోరాటానికి నినాదం వేదికగా నిలుస్తోందని కొత్తగూడెం శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలో నినాదం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 2026 సంవత్సరానికి సంబంధించిన నినాదం క్యాలెండర్‌ను ఆయన ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను నిర్భయంగా ప్రశ్నించే వేదికలు సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల పక్షాన నిలబడే ధైర్యం ఉండాలన్నదే నినాదం యొక్క ఆత్మగా ఆయన అభివర్ణించారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడమే



బలమని, ఆ ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత పాలకులపై ఉంటుందని స్పష్టం చేశారు. నినాదం క్యాలెండర్‌లో ప్రజా ఉద్యమాలు, సామాజిక మార్పు కోసం సాగిన పోరాటాలు, ప్రజల హక్కుల పరిరక్షణకు సంబంధించిన సందేశాలు ప్రతిబింబిస్తున్నాయని తెలిపారు. ఒక క్యాలెండర్ మాత్రమే కాకుండా ఇది ప్రజల్లో చైతన్యం నింపే సాధనంగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా సంఘాలు, ఉద్యమ వేదికలు ముందుకు రావాల్సిన అవసరం ఉందని పేర్కొన్న ఎమ్మెల్యే, నినాదం భవిష్యత్తులో మరింత బలంగా ప్రజల గొంతుకగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ నిజాయితీగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నినాదం ప్రతినిధులు జెల్ది శామ్, కాళంగి హరికృష్ణ, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, మేధావులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ప్రజా గొంతుకకు ప్రతీక 'నినాదం'

**- కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి**



ప్రజా సమస్యలను నిర్భయంగా ప్రశ్నిస్తూ, ప్రజాస్వామ్య విలువలను కాపాడే వేదికగా నినాదం ముందుకు సాగుతోందని కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. పట్టణంలో నినాదం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 2026 సంవత్సరానికి సంబంధించిన **నినాదం** క్యాలెండర్‌ను ఆమె ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ ప్రజల జీవితాలను ప్రభావితం చేసే ప్రతి అంశంపై ప్రశ్నించే స్వేచ్ఛ ప్రజాస్వామ్యానికి ప్రాణమని తెలిపారు. మహిళల సమస్యలు, పట్టణాభివృద్ధి, సామాజిక న్యాయం వంటి అంశాలపై నినాదం నిరంతరం ప్రజల పక్షాన నిలబడటం అభినందనీయమని ప్రశంసించారు.

### ప్రజా సమస్యలపై ప్రశ్నించే స్వరం 'నినాదం'

ప్రజా సమస్యలపై నిరంతరం ప్రశ్నిస్తూ ప్రజల గొంతుకగా నిలుస్తున్న **నినాదం** వేదిక ప్రజాస్వామ్యానికి బలమని పలువురు ప్రజా ప్రతినిధులు పేర్కొన్నారు. పట్టణంలో నినాదం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, మాజీ డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, పాల్వంచ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు కలిసి 2026 సంవత్సరానికి సంబంధించిన నినాదం క్యాలెండర్?ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ.. ప్రజల జీవితాలను ప్రభావితం చేసే ప్రతి అంశంపై ప్రశ్నించే స్వేచ్ఛ ప్రజాస్వామ్యానికి ప్రాణమని స్పష్టం చేశారు. సామాన్య ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే వేదికగా **నినాదం** నిరంతరం పనిచేస్తోందని ప్రశంసించారు. అధికార వ్యవస్థలపై ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నించే మీడియా, ప్రజా వేదికల అవసరం నేటి పరిస్థితుల్లో మరింత పెరిగిందన్నారు.

## విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రాధాన్యత

**మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**ఖమ్మం ప్రతినిధి, జనవరి 23 (నినాదం):** విద్య, వైద్య రంగాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని 4వ డివిజన్ బాలాజీ నగర్‌లో రూ.2 కోట్ల 43 లక్షల వ్యయంతో నిర్మించిన అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) నూతన భవనాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద, మధ్యతరగతి ప్రజలతో వైద్య సిబ్బంది ప్రేమతో, ఆప్యాయతతో వ్యవహరించాలని సూచించారు. సిబ్బంది మంచి ప్రవర్తన రోగుల బాధను సగం వరకు తగ్గిస్తుందని అన్నారు. ఆసుపత్రి పరిసరాల్లో పచ్చని మొక్కలు పెంచి, ప్రాంగణాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. వైద్య శాఖకు ప్రభుత్వం కేటాయించిన నిధులతో పాటు అవసరమైతే కలెక్టర్, కమిషనర్‌ల ద్వారా అదనపు నిధులు సమకూర్చి ఆసుపత్రి అభివృద్ధి చేయాలని చెప్పారు. ఆసుపత్రుల అవసరాల దృష్ట్యా ప్రజాప్రతినిధులు, మంత్రుల ద్వారా ప్రత్యేక అభివృద్ధి నిధులు కూడా కేటాయిస్తామని మంత్రి తెలిపారు. జిల్లాలో అందుబాటులో ఉన్న వైద్య సిబ్బందిని అర్బన్ హెల్త్ సెంటర్లకు కేటాయించాలని, అవసరమైన చోట కొత్త పోస్టుల మంజూరుకు ప్రతిపాదనలు పంపితే సంబంధిత స్థాయిలో చర్చించి మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. మంచి విద్య, వైద్య సదుపాయాలతో ఖమ్మం నగరం ప్రశాంతంగా అభివృద్ధి చెందాలని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఈ రంగాలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం ఇస్తోందని మంత్రి అన్నారు. ఖమ్మం నగరంలో ఇప్పటివరకు 2,200 ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేదలకు అందించామని, త్వరలో మరో 2,500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. గతంలో తన మంత్రిత్వ కాలంలో 6,000 డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు మంజూరు చేసినట్లు గుర్తు చేస్తూ, పెండింగ్‌లో ఉన్న నిర్మాణాలను కూడా పూర్తిచేసి నిర్వాసిత పేదలకు కేటాయించామని తెలిపారు. ఖమ్మం మార్కెట్ ప్రాంతంలో



రోడ్డుపై నివసిస్తున్న 28 పేద కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయించి రోడ్డు విస్తరణ చేపట్టినట్లు చెప్పారు. రోడ్డు విస్తరణలో భవనాలు కోల్పోయిన వారికి పదిరెట్లు పరిహారం అందిస్తామని, ప్రభుత్వ ఖాళీస్థలాల్లో అక్రమంగా గుడిసెలు వేసేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఇవ్వబోమని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, రూ.2 కోట్ల 43 లక్షలతో నిర్మించిన నూతన అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభం డివిజన్ ప్రజలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. జ్వరాలు, రక్త పరీక్షలు వంటి అవసరాలకు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి వెళ్లాల్సిన అవసరం లేదని, ఈ కేంద్రంలోనే ఉచితంగా ప్రాథమిక వైద్య సేవలు అందుతాయని తెలిపారు. స్థానిక జనాభా పరిధిలో గర్భిణులకు 100 శాతం ఏఎన్‌సీ చెకప్‌లు జరగాలని, ప్రసవాలు, నవజాత శిశువుల టీకాలు ప్రభుత్వ ఆసుపత్రుల పరిధి లోనే జరిగేలా ఆశాకార్యకర్తలు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నగరంలో అవసరమైన మేర కొత్త అర్బన్ హెల్త్ సెంటర్ల ఏర్పాటు కు ప్రతిపాదనలు పంపాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రామారావు, స్థానిక కార్పొరేటర్ డి.జ్యోతి రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మునిసిపల్ ఈఈ కృష్ణలాల్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కాలానుగుణంగా పోలీసులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

**రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి**





**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 23 (నినాదం) :** మారుతున్న కాలానికి అనుగుణంగా పోలీసులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలని రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి సూచించారు. నిజామాబాద్ నగరంలోని కంటేశ్వర్‌లో నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌ను, మాక్లూర్ పోలీస్ స్టేషన్‌లను ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, ఐజి మల్టీ జోన్ వన్ చంద్రశేఖర్ తో కలిసి రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ నేర రహిత సమాజం సిసి కెమెరాల నిఘా, క్షేత్రస్థాయిలో పెట్రోలింగ్ పెంచడం ద్వారా నేరాలను అదుపు చేయవచ్చని తెలిపారు. నూతన భవనాల్లో సిబ్బందికి మెరుగైన పని వాతావరణం లభిస్తుందని, ఇది వారి పనితీరును మెరుగుపరుస్తుందని అన్నారు. సైబర్ నేరాలు, డ్రగ్స్ విషయంలో ప్రజలను ముఖ్యంగా యువతను చైతన్య పరచాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ ప్రజలకు చేరువగా పోలీసింగ్, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు పోషిస్తున్న పాత్ర అమోఘమని, ప్రజలకు మరింత చేరువగా సేవలు అందించేందుకే అత్యాధునిక వసతులతో ఈ భవనాన్ని నిర్మించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసు శాఖ ఆధునీకరణకు కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ పోలీసు వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా శాంతిభద్రతల పర్యవేక్షణ కోసం నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటు అవసరమని, కంటేశ్వర్ ప్రాంత ప్రజలకు ఈ రూరల్ పోలీస్ స్టేషన్ అందుబాటులోకి రావడం సంతోషకరమని అన్నారు. ప్రజలకు, పోలీసులకు మధ్య సత్సంబంధాలు ఉండాలని, ఈ ప్రాంతంలో నేరాల నియంత్రణకు పోలీసులు మరింత కృషి చేయాలని ఆయన కోరారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ తన నియోజకవర్గ పరిధిలో అత్యాధునిక పోలీస్ స్టేషన్ భవనం అందుబాటులోకి రావడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, సీపీ సాయి చైతన్య, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### చైతన్యవంతమైన ప్రజాస్వామ్యం కోసం ఓటు హక్కు ముఖ్యమైనది

**కలెక్టర్ మను చౌదరి**



**మేడ్చల్ మల్కాజ్గిరి, జనవరి 23 (నినాదం):** ఓటర్లను ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం జనవరి 25న జరుపుకునే ఓటర్ దినోత్సవం సందర్భంగా మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) రాధిక గుప్తా, అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటు హక్కు ప్రాధాన్యత గురించి కలెక్టర్ వివరించారు, సిబ్బందిచే ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. 16వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా గురువారం రోజు జరిగిన ముగ్గుల పోటీ, క్యారమ్స్, చెస్, టగ్ అఫ్ వార్ ఈవెంట్స్‌లో విజేతలుగా నిలిచిన సిబ్బందికి కలెక్టర్ బహుమతులు అందజేశారు. అనంతరం జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు కలిసి" మై ఇండియాబి మై వోట్" అంటూ ర్యాలీ నిర్వహించి ఓటు వినియోగం ప్రాధాన్యతపై ప్రజలో అవగాహన కల్పించారు.

NINADAM CINEMA

### శశిరేఖ ఫుల్ వీడియో సాంగ్ విడుదల

సంక్రాంతికి విడుదలై, ప్రేక్షకులకు వినోదం పంచిన చిత్రాల్లో 'మన శంకరవరప్రసాద్ గారు' ఒకటి. చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి తెరకెక్కించిన ఈ మూవీ ఇప్పటికే రూ.300 కోట్ల క్లబ్‌లో చేరింది. ఈ విజయోత్సాహంలో భాగంగా చిత్ర బృందం.. 'శశిరేఖ' ఫుల్ వీడియో సాంగ్‌ను శుక్రవారం విడుదల చేసింది. అనంత శ్రీరామ్ రాసిన ఈ పాటకు భీమ్స్ సంగీతం అందించారు. మధుప్రియతో కలిసి పాట కూడా పాడారు.




### మందు డైలాగ్‌లతో.. రీల్స్ తగవు

**అనిల్ రావిపూడి**



మన శంకర వర ప్రసాద్ గారు' సినిమాలోని మధుపానం.. ధనాధన్' డైలాగ్ ఎంతటి సంచలనం సృష్టించిందో మనందరికీ తెలిసిందే, అయితే ఈ క్రేజ్‌ను చూసి మురిసిపోవాలా లేక ఆందోళన చెందాలా అన్న సందిగ్ధంలో ఉన్నామని అనిల్ రావిపూడి తన మనసులోని మాటను బయటపెట్టారు. చిరంజీవి ఆ డైలాగ్ చెప్పిన తీరుకు అభిమానులు ఫిదా అయ్యారు, అయితే ఆ క్రేజ్‌ను కొందరు నెటిజన్లు, చిన్నారులతో కూడా అలాంటి రీల్స్ చేయించడం ఇబ్బందికరంగా మారింది. దీనిపై అనిల్ రావిపూడి స్పందిస్తూ మన శంకర్ వర ప్రసాద్ గారు (చిరంజీవి) ఎప్పుడూ క్రమశిక్షణకు మారుపేరని, ఆయన సినిమాలోని డైలాగులను తప్పుడు మార్గంలో ప్రచారం చేయవద్దని కోరారు. సినిమా డైలాగులు పేలడం, అవి సోషల్ మీడియాలో ట్రెండ్ అవ్వడం సహజం. కానీ, ఒక మద్యపానానికి సంబంధించిన డైలాగ్ చిన్న పిల్లల నోట రావడం, వారు ఆ బాటిళ్లతో రీల్స్ చేయడం అనేది కాస్త ఆలోచించాల్సిన విషయమని అనిల్ రావిపూడి అభిప్రాయపడ్డారు. ఒక డైలాగ్ హిట్ అయినప్పుడు దాన్ని ఎంజాయ్ చేయడంలో తప్పులేదు. కానీ, అది సమాజానికి, ముఖ్యంగా చిన్నారులకు తప్పుడు సంకేతాలు ఇవ్వకూడదు, 'మందు బాటిళ్లతోనే రీల్స్ చేయాలా? టీ గ్లాసులతో చేయండి, కాఫీతో చేయండి.. తప్పులేదు. కానీ ఆల్కహాల్ జోలికి వెళ్లకండి' అని ఆయన సూచించారు. పిల్లలు ఏం చేస్తున్నారు, ఏ రకమైన వీడియోలు చూసి ప్రభావితం అవుతున్నారు అనేది గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కేవలం సినిమా ప్రమోషన్ల కోసమే కాకుండా, సామాజిక బాధ్యతతో అనిల్ రావిపూడి చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు అందరినీ ఆలోచింపజేస్తున్నాయి.



### పెళ్లొద్దు కానీ.. నలుగురు పిల్లలు కావాలి

నిధి అగర్వాల్‌కు గత కొద్ది కాలంగా అదృష్టం కలిసి రావడం లేదు. టాలీవుడ్ స్టార్ హీరోల సరసన నటించే అవకాశం వచ్చినప్పటికీ హిట్ మాత్రం కావడం లేదు. గత ఏడాది నిధి, పవన్ కళ్యాణ్ సరసన నటించిన 'హరి హర వీరమల్లు' ఆశించిన విజయాన్ని అందించకపోగా, ఇటీవల సంక్రాంతి కానుకగా విడుదలైన ప్రభాస్ 'ది రాజాసాబ్' బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్‌ను సొంతం చేసుకుంది. అయినప్పటికీ ఏమాత్రం నిరాశ చెందకుండా తన తదుపరి ప్రాజెక్టులపై దృష్టి సారించిన నిధి, తాజాగా ఒక ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితానికి సంబంధించి ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. పిల్లల పట్ల తనకున్న అమితమైన ప్రేమ గురించి నిధి మాట్లాడుతూ.. తనకు చిన్నప్పటి నుంచే పిల్లలంటే చాలా ఇష్టమని తెలిపారు. తను పుట్టిన ఏడేళ్ల తర్వాత చెల్లి పుట్టాలని దేవుడికి ఉత్తరాలు కూడా రాసేదానినని, అలా పుట్టిన తన సోదరిని ఒక కూతురిలాగే చూసుకుంటానని ఎమోషనల్ అయ్యింది. తన జీవితంలో పెళ్లికి ఇంకా చాలా సమయం ఉన్నప్పటికీ, తనకు నలుగురు పిల్లలు ఉండాలని కోరుకుంటున్నట్లు ఆమె వెల్లడించారు. పిల్లల గురించి తాను నిరంతరం ఆలోచిస్తుంటానని, వారిని పెంచడమంటే ఒక కొత్త ప్రపంచంలోకి వెళ్లడమేనని ఆమె అభిప్రాయపడ్డారు. ఇదే క్రమంలో దత్తత గురించి నిధి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. బాలీవుడ్ సీనియర్ నటి సుస్మితా సేన్ లాగే తాను కూడా పెళ్లికి ముందే పిల్లలను దత్తత తీసుకోవాలని అనుకున్నట్లు నిధి వెల్లడించింది. అయితే ప్రస్తుతం ఉన్న బిజీ షెడ్యూల్స్, వృత్తిపరమైన బాధ్యతల వల్ల అది సాధ్యం కాదని, కానీ భవిష్యత్తులో మాత్రం ఖచ్చితంగా నలుగురు పిల్లలను దత్తత తీసుకుంటానని ఆమె స్పష్టం చేసింది. ఒక స్టార్ హీరోయిన్ ఇలా పిల్లల దత్తతపై బహిరంగంగా మనసులో మాట చెప్పడంతో సోషల్ మీడియాలో ఆమెపై ప్రశంసలు కురిపిస్తున్నారు నెటిజన్లు.

### మార్చికి మారిన స్వయంభు మూవీ

కార్తీకేయ2తో పాన్ ఇండియా హీరోగా మారిపోయాడు నిఖిల్. కానీ ఆ తర్వాత వేసిన రాంగ్ స్టెప్స్ వల్ల ఇమేజ్ డ్యామేజ్ చేశాయి. 18 పేజెస్ పాజిటివ్ టాక్ తెచ్చుకున్నా పైసల్ రాలేదు. ఇక స్పై, అప్పుడో ఎప్పుడో ఇప్పుడో భారీ డిజాస్టర్స్‌గా నిలవడంతో స్లో అండ్ స్టడీగా మూవీస్ చేస్తున్నాడు. నెక్ట్స్ పీరియాడిక్ వార్ డ్రామా స్వయంభుతో గట్టిగా కొట్టాలని ప్రయత్నిస్తున్నాడు. ఈ సినిమా కోసం గెటప్స్ ఛేంజ్ చేయడమే కాదు దాదాపు రెండేళ్లు ఈ సినిమాకే కమిటయాడు. స్వయంభు 170 రోజుల భారీ షెడ్యూల్ షూట్ కంప్లీట్ చేసుకుని ఈ మధ్యే గుమ్మడికాయ కొట్టేసింది టీం. ఈఏడాది ఫిబ్రవరి13న థియేటర్లలోకి తీసుకురాబోతున్నట్లు ఎనౌన్స్ చేశారు. సంయుక్త మీనన్, నభా నటేష్ హీరోయిన్స్. అయితే ఈ సినిమా రిలీజ్ కావడానికి సమయం దగ్గర పడుతున్నా టీం ప్రమోషన్స్ స్టార్ట్ చేయలేదు. జస్ట్ షూట్ కంప్లీటైన వీడియో తప్ప మరో అప్డేట్ లేదు. సంక్రాంతికి పోస్టర్స్ వేసినప్పటికీ.. రిలీజ్ డేట్ మాయం అయ్యింది. స్వయంభును అత్యంత భారీ బ్జడెట్ చిత్రంగా నిర్మిస్తున్నారు ప్రొడ్యూసర్. ఫిబ్రవరిలో స్వయంభు పోస్ట్ పోన్ అవడం పక్క. అయితే నెక్ట్స్ ఏ డేట్ కు వస్తాడనే దానిపై రాకరకలా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అందుతున్న సమాచారం ప్రకారం మార్చి 23 లేదా ఏప్రిల్ 30న రిలీజ్ చేసే ఛాన్సు ఉందని సమాచారం. అటు నిఖిల్ కూడా ఈ సినిమాపై ఎంతో




నమ్మకంపెట్టుకున్నాడు. స్వయంభు కోసం చాలా కష్టపడి గుర్రపు స్వారీలు, కత్తి యుద్ధాలు వంటివి నేర్చుకున్నాడు. మరి నిఖిల్ కు స్వయంభు మరోక పాన్ ఇండియా హిట్ ఇస్తుందో లేదో చూడాలి.

### సునీతా విలియమ్స్‌ను కలిసిన ప్రకాశ్ రాజ్

కేరళలోని కోజికోడ్‌లో జరుగుతున్న సాహిత్య ఉత్సవం (ఒక అపురూప ఘట్టానికి వేదికైంది. భారత సంతతికి చెందిన ప్రముఖ వ్యోమగామి సునీతా విలియమ్స్‌ను దిగ్గజ నటుడు ప్రకాశ్ రాజ్ ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా కలుసుకున్నాడు. ప్రస్తుతం కేరళలో లిటరేచర్ ఫెస్టివల్ జరుగుతుండగా.. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా వచ్చింది సునీత విలియమ్స్. అయితే ఇటీవలే నాసా నుంచి పదవీ విరమణ పొంది భారత పర్యటనకు వచ్చిన సునీతా విలియమ్స్‌తో గడిపిన క్షణాలను ప్రకాశ్ రాజ్ తన సామాజిక మాధ్యమాల ద్వారా అభిమానులతో పంచుకున్నారు.



Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787